ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 14 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 336 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రంగు పడాల్సిందే...



# దళిత స్పీకర్‌పై జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు..



**హైదరాబాద్, మార్చి 13 (అక్షరం న్యూస్)**
బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అసెంబ్లీ లో చేసిన వ్యాఖ్యల పట్ల స్పీకర్ గడ్డం ప్రసాద్ మనస్తాపం చెందారు. ఈ క్రమంలో మంత్రులు సభాపతితో భేటి అయ్యారు. జగదీష్ రెడ్డి వ్యవహారంపై స్పీకర్‌తో చర్చిస్తున్నారు. జగదీష్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలని అందరూ డిమాండ్ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దళిత స్పీకర్‌పై జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. స్పీకర్‌పై ఇంత అహంకారంగా మాట్లాడటం తాను ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రజాస్వామ్యంలో స్పీకర్ చైర్‌కు కొన్ని అధికారాలు ఉంటాయని, దీనిపై సీరియస్ నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ అన్నారు.

**కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్..**
**జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు..**

సభ మీ సొంతం కాదంటూ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడడం రచ్చకు దారి తీసింది. జగదీష్ ర్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. జగదీష్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ రెడ్డి జోక్యం చేసుకుని జగదీష్ రెడ్డి స్పీకర్‌ను బెదిరిస్తున్నారని.. ఆయన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఏడాదిలో ఏం చేయాలో చేసి తమ సత్తా చూపించామన్నారు. ఏం చేయబోతున్నమో కూడా చెప్పామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

**స్పీకర్‌పై అవిశ్వాసం పెడతాం.. హరీష్ రావు**

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు అసెంబ్లీ లాబీలో చిట్ చాట్‌గా మాట్లాడారు. స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయకపోతే స్పీకర్‌పై అవిశ్వాసం పెడతామన్నారు.

# జగదీష్ రెడ్డి సస్పెండ్




**హైదరాబాద్, మార్చి 13 (అక్షరం న్యూస్)**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నుకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

## ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్



## ఇకపై క్యూఆర్ కోడ్‌తో.. 'స్మార్ట్' రేషన్ కార్డులు

**హైదరాబాద్, మార్చి 13 (అక్షరం న్యూస్)**
తెలంగాణ సర్కార్ జనవరి 26 నుంచి రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను ప్రారంభించిన విషయం తెలిసిందే. లక్షల మంది అప్లయ్ చేసుకున్నప్పటికీ.. గత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో.. కార్డులు పెండింగ్‌లో ఉన్నాయి. అయితే రేవంత్ సర్కార్.. ప్రజావాణి, ప్రజాపాలన, కులగణన సర్వేతో పాటుగా.. మీ-సేవ సెంటర్ల ద్వారా కూడా దరఖాస్తులు తీసుకొని అర్హులకు కార్డులు మంజూరు చేసేందుకు పౌరసరఫరాల శాఖ సిద్ధమవుతోంది. అయితే కొత్తగా జారీ చేసే రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న మాదిరిగా కాకుండా స్మార్ట్ కార్డుల రూపంలో ఇచ్చేందుకు రెడీ అయింది. ప్రతి స్మార్ట్ రేషన్ కార్డుకు ఓ క్యూఆర్ కోడ్ పెట్టాలని



## ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ ఇవ్వడంపై సీఎం క్లారిటీ



**న్యూఢిల్లీ, మార్చి 13 (అక్షరం న్యూస్)**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకే సారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చానన్నారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామన్నారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు. గాంధీ కుటుంబంతో తనకు అనుబంధం అంతకు మించి ఉందని.. ఫోటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదన్నారు.కేంద్ర కేబినెట్‌లో ఉన్న నిర్మలా సీతారామన్ గతంలో తమిళనాడుకు మెట్రో ప్రకటనలో

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డీఎంకే నేతలు..



**హైదరాబాద్, మార్చి 13 (అక్షరం న్యూస్)**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ ని ఈ నెల 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు. ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు.

తెలంగాణలో కూడా..
డీలిమిటేషన్ ప్రక్రియ సౌత్ రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, సౌత్ రాష్ట్రాలు ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు

## క్షేత్రస్థాయిలో హైడ్రా తనిఖీలు !



**హైదరాబాద్, మార్చి 13 (అక్షరం న్యూస్)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులు మేరకు.. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను క్షేత్ర స్థాయిలో కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అల్వాల్ మండలం తిరుమలగిరి విలేజ్ లోతుకుంటలో ప్రభుత్వ భూమి కబ్జాను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. కంటోన్మెంట్ ప్రాంతంలోని ఈ భూమి%్ఞా% జనరల్ ల్యాండ్ రికార్డ్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదిగా నమోదు కాగా.. ప్రైవేట్ వ్యక్తులు దానిని తమదిగా పేర్కొంటున్నారు. దీంతో వంద ఎకరాలకు పైగా ఉన్న

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీకి రెండోసారి నోటీసులు..

**హైదరాబాద్, మార్చి 13 (అక్షరం న్యూస్)**
ఫామ్‌హౌస్ లో కోడిపందాల కేసు లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి మొయినబాద్ పోలీసులు రెండోసారి నోటీసులు ఇచ్చారు. విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. మాదాపూర్‌లో ఉంటున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి ఇంటికి పోలీసులు ఈ మేరకు నోటిసులు అంటించారు.కాగా ఫామ్‌హౌస్‌లో కోడిపందాల కేసులో మొదటిసారి నోటీసులు అందుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫిబ్రవరి 17న పోలీసులకు



# ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్

**హైదరాబాద్, మార్చి 13 (అక్షరం న్యూస్)**

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. స్టేచర్ అంశంపై ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ( బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదంటూ హస్తం నేతలు హెచ్చరికలు జారీ చేశారు. సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారని కాంగ్రెస్ నేతలు తెలుపగా.. రేవంత్ రెడ్డిని పిచ్చికుక్కలతో పోల్చారు బీఆర్ఎస్ శ్రేణులు. ఇంతకీ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎవరెవరు ఏం మాట్లాడాలో ఇప్పుడు చూద్దాం.

నోరు అదుపులో పెట్టుకోండి: ఆది శ్రీనివాస్

స్టేచర్ గురించి ముందు మాట్లాడింది కేటీఆర్ అని.. సీఎం పదవి కంటే స్టేచర్ ఇంకేమైనా ఉంటుందా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. "కేటీఆర్ మీకు నాయకుడు కావొచ్చు కానీ సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారన్నారు. తెలంగాణలో సీఎం పదవి కంటే ఇంకేమి స్టేచర్ ఉండదని స్పష్టం చేశారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పదవులు తీసుకొని వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అందుకే ప్రజలు మీ స్టేచర్‌ను దింపి... సీఎంగా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారన్నారు. 'హరీష్ రావు మీ నోరును అదుపులో పెట్టుకోండి. ఇష్టనుసారంగా మాట్లాడితే ఇక్కడ ఎవరు చూసుకుంటూ ఊరుకోరు.. 10 ఏళ్లు పందికొక్కులాగా రాష్ట్రాన్ని దోచుకున్న మీరు మాట్లాడుతున్నారా. ఈ రోజు 18 గంటలు కష్టపడి సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలి" అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

హరీష్.. జాగ్రత్త బిడ్డ: బీర్ల ఐలయ్య

హరీష్ రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేశారని.. తెలంగాణ ప్రజానీకం గమనిస్తోందని తెలిపారు. ప్రజా ప్రతినిధుల్లా కాకుండా పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం, గవర్నర్, ముఖ్యమంత్రి అంటే బీఆర్ఎస్‌కు విలువలేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టే స్థాయి లేని వారు ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వీళ్ళు పది సంవత్సరాలు చేయని అభివృద్ధిలో 15 నెలల్లో చేస్తే తల ఎక్కడ పెట్టుకోవాలో తెలుస్తలేదన్నారు. 'మీలా దొంగ దీక్షలు చేయలేదు. పెట్రోల్ దొరికినా అగ్గిపెట్టె దొరకలేదు అనే విధంగా మేము చేయలే. ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.. నోరు అదుపులో పెట్టుకో. మీ బలుపు, వాపు మీ దగ్గరే పెట్టుకోండి. హరీష్ రావు తస్మాత్ జాగ్రత్త బిడ్డ. నిన్ను గ్రామాల్లో తరిమికొట్టే రోజులు ముందు ఉన్నాయి. మీరు చేసిన తప్పులు, అప్పులు సరిదిద్దుకుంటూ వస్తున్నాం. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఇది చూసి ఓర్వలేకే దిగజారుడు రాజకీయాలు. ఈరోజు రాష్ట్రం దివాలా తీయడానికి కారణం మీ మామ అల్లుళ్లు. సిగ్గులేకుండా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి' అంటూ ఐలయ్య డిమాండ్ చేశారు.

ఆ విషయం గుర్తు పెట్టుకో రేవంత్: పాడి కౌశిక్ రెడ్డి

రాష్ట్రంలో మూడు లక్షల పిచ్చి కుక్కలు ఉన్నాయని.. ఆ పిచ్చి కుక్కల అధ్యక్షుడే రేవంత్ రెడ్డి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందులు పెడుతోందన్నారు. 4వేల పెన్షన్ వస్తుంది అనుకుంటే ఇప్పుడు 4 ఎకరాల పంట ఎండిపోతుంది అనుకోలేదని చిన్నపిల్లవాడు చెప్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన కరెంటు, రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ మీద ఉన్న కక్ష్యతోనే పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీళ్లు వదలకపోతే రైతులను తీసుకొని తాను రోడ్డెక్కుతా అని హెచ్చరించారు. కేసీఆర్ కంటే గొప్ప పాలన చేసే ప్రయత్నం చేయాలి కానీ ఇలాంటి పరిస్థితులు రాకూడదన్నారు.

15 నెలల స్కాంగ్రెస్ పాలన.. 15 నెలలు 15 స్కాములు జరిగాయన్నారు. ఈ స్కాంగ్రెస్ పాలలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును ప్రజలు చూస్తున్నారన్నారు. 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ అభివృద్ధిని దేశానికి చూపెట్టారు కేసీఆర్ అని అన్నారు. సిగ్గు, శరం లేకుండా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారని మండిపడ్డారు. సభా ప్రతిపక్ష నేత చావు కోరుతున్నారన్నారు. వందల మంది ఎల్‌ఓపీ లీడర్లు అయ్యారు కానీ ఎవరు కూడా చావును కోరుకోలేదన్నారు. మొరిగే కుక్కలు మొరుగుతూనే ఉంటాయని.. కొండను చూసి కుక్కలు మొరిగితే కొండకు చేటా అని అన్నారు. 'కేసీఆర్ చావాలని నువ్వు కోరుకుంటున్నావు. కానీ కేసీఆర్ చచ్చే వ్యక్తి కాదు తెలంగాణను చావు నోట్లో తలపెట్టి తెచ్చిన వ్యక్తి కేసీఆర్. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా.. ఈ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తర్వాత అయ్యేవాడా. నీకు రాజకీయ భిక్ష పెట్టింది కేసీఆర్ అనే విషయం గుర్తు పెట్టుకో' అని అన్నారు.

ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. ప్రజలు పెడుతున్న శాపనార్థాలకు కుక్క చావు చచ్చేది రేవంత్ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. రైతులు రైతుబంధు రాలేదని, రుణమాఫీ కాలేదని నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని ఒక జర్నలిస్టుకు ఇంటర్వ్యూ ఇస్తే ఆ జర్నలిస్టును బెయిల్ రాకుండా కేసులు పెట్టి జైలుకు పంపించారని.. ఇది ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. 'నువ్వు సక్కగా పాలన చేస్తే జర్నలిస్టులు రైతులు నిన్ను తిట్టేవారు కాదు కదా. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి' అంటూ పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

రేవంత్ క్షమాపణ చెప్పాల్సిందే: గంగుల కమలాకర్

%'2009 నుంచి నేను అసెంబ్లీలో ఉన్న. వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ లాంటి సీఎంలను చూశాను. రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా చూస్తున్న. చంద్రబాబు నాయుడు లాంటి నేతలను చూశాం. కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి లాగా చూస్తున్నడు. కానీ మేము తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తిగా చూస్తున్నాం. కేసీఆర్‌ను చావాలని కోరుకుంటావా? రేవంత్ రెడ్డిని ఒక వ్యక్తిగా చూడలేదు. నిన్ను ఒక సీఎంగా చూస్తున్నాం. తెలంగాణ సీఎం అని రేవంత్ రెడ్డి అనుకుంటే పితృ సమానులైన కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి. ఒక తండ్రిలాగా ఉన్న కేసీఆర్ చావును ఎవరు కోరుకోలేదు. తెలంగాణ సమాజానికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి' అంటూ మాజీ మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

# జగదీష్ రెడ్డి సస్పెండ్

అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో హాట్ డిస్కషన్ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు (%వీఱఅఱర్‌వతీ ాతీఱఅస్త్రుతీ దీుఎబ%) అన్నారు. ఏకవచనంతో స్పీకర్పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శనీయ నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

%జవీ =వఋుత్స్త్ర శీఅ మీాజ ాామ్ఘం%: ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ ఇవ్వడంపై సీఎం క్లారిటీ

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్ ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.

చీఫ్ మార్షల్‌తో వాగ్వాదం..

అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వకపోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీకి రెండోసారి

# నోటీసులు..

మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో మరోసారి కోడిపందాలు నిర్వహించాడు. సంక్రాంతి పండగ తర్వాత మిగిలిన కోళ్లను ఫామ్‌హౌస్‌కు తీసుకువచ్చి కోడిపందేలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇందులో చాలామంది బిజినెస్‌మెన్స్, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కోడిపందాలకు హాజరయ్యారు. దీనిపై పక్కా సమాచారంతో ఎస్వోటీ పోలీసులు ఫామ్‌హౌస్‌పై దాడులు చేశారు. అయితే అప్పటికే పలువురు తప్పించుకోగా.. కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోళ్ల పందాలు నిర్వహిస్తున్న భూపతి రాజు శివకుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దాడిలో మొత్తం 64 మందిని అరెస్టు చేశారు. పందాలకు వినియోగిస్తున్న రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. ఈ వ్యవహారంపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో గేమింగ్ చట్టం, జంతువులపై క్రూరత్వం నిరోధక చట్టం కింద కేసు నమోదు అయ్యాయి.

అయితే ఈ ఫామ్‌హౌస్ యజమానిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ ఉండటంతో ఆయనకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. దీంతో నోటీసులు అందుకున్న ఎమ్మెల్సీ తన న్యాయవాదితో కలిసి మొయినాబాద్ పోలీసులకు లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. ఈ కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. అయితే ఈ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీని కూడా పోలీసులు నిందితుడిగా చేర్చారు. ఈ క్రమంలో విచారణకు రావాల్సిందిగా శ్రీనివాస్ రెడ్డి రెండోసారి పోలీసులు నోటీసులు ఇచ్చారు.

వివరణ ఇచ్చారు. కోడి పందాలు జరిగిన ఫామ్ హౌస్ ఎమ్మెల్సీది కావడంతో పోలీసులు నోటీసులు ఇచ్చారు. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని, అలాగే ఫామ్‌హౌస్‌కు సంబంధించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. దీంతో న్యాయవాదితో కలిసి వచ్చిన ఎమ్మెల్సీ.. మొయినాబాద్ పోలీసులకు లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. కోడి పందాలు ఆడించిన ఫామ్ హౌస్ తనదేనని 2023 వర్రా రమేష్ కుమార్ రెడ్డికి లీజ్‌కు ఇచ్చినట్లు పోచంపల్లి పేర్కొన్నారు.
రమేష్ కుమార్‌తో పాటు మరొకరి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు వెల్లడించారు. లీజ్ పత్రాలను కూడా పోలీసులకు పోచంపల్లి అందజేశారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. కోడి పందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వివరణ ఇచ్చారు.

కాగా.. భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తి అదే ఫామ్‌హౌస్‌లో రెండు మూడు సార్లు పెద్దఎత్తన కోడిపందాలు, క్యాసినోలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల

# రంగు పడాల్సిందే...

**హైదరాబాద్, మార్చి 13 (అక్షరం న్యూస్)**

రంగుల పండుగ వచ్చింది.. హెూలీ వేడుకలను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా సంబురంగా జరుపుకోవడానికి చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రజలందరూ సిద్ధమయ్యారు. హెూలీ పూర్ణిమగా జరుపుకునే వేడుకల కంటే ముందు గురువారం రాత్రి జిల్లా వ్యాప్తంగా కామదహన వేడుకలు నిర్వహించారు. ఫాల్గుణ శుద్ధ చతుర్ధశి రోజున కామదహనం, ఫాల్గుణ పౌర్ణిమ, కాముని పున్నమి పేరిట సంబురాలు జరుపుకుంటారు. జిల్లా వ్యాప్తంగా హెూలీకి ముందు రోజు కామదహన వేడుకలు ఎంతో సంబురంగా జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

సంబరాలకు సర్వం సిద్ధం..

ఆనందాలను తెచ్చే హెూలీ రోజు అందరికి రంగు పడాల్సిందే. ఇందుకోసం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు కూడా యువకులు ఏర్పాటు చేశారు. ఈవెంట్ ఆర్గనైజర్లు రంగంలోకి దిగారు. జోష్‌ను పెంచే దిశగా డీజే సౌండ్ల మోతలు పెరగనున్నాయి. ఒకప్పుడు ప్రకృతిలో దొరికే గోగుపూల నుంచి మొదలుకొని రకరకాల పూల నుంచి సహజ సిద్ధంగా రంగులు తయారుచేసుకుని ఆడుకునేవారు. ఇప్పుడు ప్రమాదరకరమైన రసాయన రంగులతో ఆడుకోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. హెూలీ పండుగ రంగుల జీవితాన్ని చీకటిమయం చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఈసారి ప్రకృతి సిద్ధమైన రంగులతోనే సహజంగా ఆడుకోవాలని కోరుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ పండుగైనా సంప్రాదాయ, ఆచార వ్యవహారంగా జరుపుకుంటారు. రకరకాల రంగులు పులుముకొని ఉల్లాసంగా జరుపుకునే రంగుల కేళిలో ఆనందమయం కావడానికి యువత ఉత్సాహం చూపుతోంది. కలర్‌ఫుల్ రంగులతో మార్కెట్ కూడా కళకళలాడుతోంది. ఫెస్టివల్ ఆఫ్ కలర్స్‌గా జరుపుకోవడానికి యువతీయువకులు జిల్లా కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా మహిళలు, పిల్లలు సిద్ధమవుతున్నారు. సందడిగా జరుపుకోవడానికి డీజేల మోతలో యువతీయువకులు నృత్యాలు చేస్తూ మద్యం మత్తులో మునిగిపోతారు. ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజు వసంత కాలంలో ఈ పండుగను జరుపుకుంటారు. అందుకే వసంతోత్సవంగా కూడా చెప్పుకుంటారు.

హాని కలిగించే రంగులు..

హెూలీ అనగానే రంగుల మేళవింపు గుర్తుకు వస్తుంది. గతంలో సహజ రంగులతో హెూలీ ఆడేవారు. వాటివల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు. ప్రకృతిలో లభించే వెజిటేబుల్స్, ఆకులు, పూలతో తయారుచేసిన రంగులతో చర్మరంగు నిగారించడమే కాకుండా రుతువులు మారడం వల్ల వచ్చే దుష్ప్రభావాన్ని నివారిస్తుంది. ఎలాంటి ప్రభావం చూపని పువ్వుల సువాసనలు, కూరగాయల తియ్యదనాన్ని ఆస్వాదిస్తూ హెూలీని ఆడుకోవడం మంచిది. మారుతున్న కాలంలో మార్కెట్‌లోకి రసాయన రంగులు, గులాల్ చేరడంతో పలు వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. రంగుల్లో లోహాలు, ఆమ్లాలు, అల్కలైట్, గాజుపొడి, నలుపు రంగులో ఆక్సైడ్, ఆకుపచ్చ రంగులో కాపర్‌సల్ఫేట్, ఎరుపు రంగులో మెర్క్యూరీ సల్ఫైట్‌తో పాటు చాక్‌పౌడర్, సిల్కాన్ వంటివి ఉంటాయి. ఇవి చల్లడం వల్ల చర్మ వ్యాదులు, కన్నుల్లో పడితే కళ్లు ఎర్రబారడం, గరగరమనడం సంభవిస్తాయి. చూపు తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా లేకపోలేదు.

రంగుల్లో ఎన్నో భావాలు..

రంగుల్లో ఎన్నో భావాలు వ్యక్తం అవుతాయని చెప్పుకుంటారు. వాయిలెట్ రంగు మనస్సును ఆనందాన్ని కలిగిస్తుందని, వ్యక్తుల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందని చెప్పుకుంటారు. నీలం రంగు వ్యక్తి మనస్సులో విజ్ఞానాన్ని ప్రేరేపిస్తుందని, మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగిస్తుందని చెబుతారు. ఆకుపచ్చ రంగు మనస్సులో వ్యక్తిపై, వస్తువులపై ఆసక్తి కలిగించడం, ప్రేమభావన పెంపొందించడం, పసుపు రంగు మానసిక ఉత్సాహాన్ని, కాశయం రంగు కల్మషాన్ని తొలగించే గుణం ఉంటుందని భావిస్తారు. ఎరుపు రంగు శక్తికి ప్రతీకగా వెనుకడుగు వేయనితత్వాన్ని పెంచుతుందని భావిస్తారు. ఈ రంగులమయంలో స్నేహంతో జీవితాన్ని ఆనందమయం చేస్తుందని భావిస్తారు. రంగులు చల్లుకునే సమయంలో కంటిలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. రోడ్లపై అనైతికంగా, బలవంతంగా రంగులు రుద్దడం మంచిది కాదు. పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఒంటిపై ఎక్కువ సేపు రంగులను ఉండకుండా చూసుకోవడం మంచిది.

శుభాకాంక్షల హెూరు..

వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ లాంటి సోషల్‌మీడియాలో హెూలీ శుభాకాంక్షలతో హెూరేత్తిస్తున్నారు. రంగుల రసాయనాలతో హెూలీ ఆడుకోవద్దని నిపుణులు చెబుతుంటే.. యువకులు సామాజిక మాధ్యమాల్లో రకరకాల హెూలీ పోస్టింగ్‌లు పెడుతున్నారు. రకరకాల మేసేజ్‌లతో శుభాకాంక్షలు చెప్పుకుంటున్నారు. రంగులు కొనే ఖర్చులేదు.. నీటి వృథా లేకుండా స్మార్ట్ ఫోన్‌లలో విజువల్ ఎఫెక్ట్‌తో యువతీయువకులు హెూలీకి వాట్సాప్‌ను ఉపయోగిస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన

# డీఎంకే నేతలు..

ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్?లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు కూడా ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు.

ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22, 2025న జరుగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ (%జీూజ%) సమావేశానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమావేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈ అంశంపై చర్చిస్తామన్నారు.
జేఏసీ సమావేశానికి అనేక రాష్ట్రాలు
దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకునేందుకు కీలక అంశంగా మారనుంది. డీలిమిటేషన్ వల్ల వచ్చే రాజకీయ పరిణామాలు, రాష్ట్రాల మధ్య సంబంధాలు, వాస్తవాలపై ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈ భేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ ఇవ్వడంపై

# సీఎం క్లారిటీ

కీలక పాత్ర పోషించారన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణ రాష్ట్రం అంశాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేస్తామన్నారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిస్తే సరిపోతుందని.. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో ఏప్రిల్ నెలలో మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 60 దేశాల నుంచి అతిథులను ఆహ్వానిస్తున్నామన్నారు. దానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి అనుమతి కావాలని.. అందుకే విదేశాంగ శాఖ మంత్రిని కలుస్తున్నట్లు తెలిపారు.

డీలిమిటేషన్ విధానంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీ వేశానన్నారు. దానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో అందరి అభిప్రాయాన్ని సేకరించి ఆ తర్వాత డీఎంకే మీటింగ్‌లో తమ వైఖరి చెప్తామన్నారు. పన్నులు వసూలులో దేశంలో మొదటి స్థానంలో తెలంగాణ ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోయినా, ప్రజలు ప్రాణాలు పోతున్నా బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# క్షేత్రస్థాయిలో హైడ్రా తనిఖీలు !

ఈ భూమిలో ఎటువంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వవద్దని కమిషనర్ అధికారులకు ఆదేశించారు.
అనంతరం గండిమైసమ్మ మండలం దుండిగల్ గ్రామంలోని బుబ్బఖాన్ చెరువు దిగువున వున్న లింగం చెరువు కాలువ పరిసరాలను కమిషనర్ పరిశీలించారు. బుబ్బఖాన్ చెరువు అలుగు, తూముల నుంచి వరద నీరు వెళ్లకుండా నాలను కబ్జాచేసి నిర్మాణాలు జరిగాయని.. దీంతో వరద ముంచెత్తుతోంది స్థానికులు కమిషనర్ కి ఫిర్యాదు చేసారు.ఈ సమస్యను పరిష్కరించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో%ా%. అక్కడి నివాసితులు, రియల్ ఎస్టేట్ కంపెనీలు ఒక కట్టుబడి నిర్ణయానికి రావాలని కమిషనర్ సూచించారు. అనంతరం హఫీజ్‌పేట సమీపంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణను పరిశీలించారు. టీడీఆర్ కింద లబ్ధి పొంది.. ప్రభుత్వ భూమిని ఆక్రమించారా అనే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

## దళిత స్పీకర్‌పై జగదీష్ రెడ్డి

# అనుచిత వ్యాఖ్యలు..

నిన్న ముఖ్యమంత్రి అక్షింతలు వేయడం.. ఈరోజు సభలో కాంగ్రెస్ సభ్యులు రెచ్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీష్ రెడ్డి స్పీకర్‌ను అవమానించలేదని, 'సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ అని' జగదీష్ రెడ్డి అన్నారని, మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం ఎలా అవుతుందని ప్రశ్నించారు. మీ ఒక్కరిదీ అనే పదం అన్ పార్లమెంటరీ పదం కాదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎందుకు నిరసన చేశారో తెలీయదని.. సభను ఎందుకు వాయిదా వేశారో తెలీదని అన్నారు. కాంగ్రెస్ డిఫెన్స్‌లో పడిందని, స్పీకర్‌ను కలిశామని, రికార్డు తీయాలని అడిగామన్నారు. దళితుడుని అగౌరవం పరిచే విధంగా జగదీష్ రెడ్డి మాట్లాడలేదన్నారు. 15 నిమిషాల అయినా వీడియో రికార్డు స్పీకర్ తెప్పించలేదని, అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మాట్లాడకుండా బ్లాక్ చేశారని హరీష్ రావు అన్నారు.

## ఇకపై క్యూఆర్ కోడ్‌తో..స్మార్ట్' రేషన్ కార్డులు

అధికారులు నిర్ణయించారు. స్మార్ట్ కార్డు ఎలా ఉండాలన్న విషయంపై ఇప్పటికే వివిధ రకాల డిజైన్లను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ డిజైన్ల ప్రక్రియ కొద్దిరోజుల్లో కొలిక్కి రానున్నట్లు తెలుస్తోంది.తెలంగాణలో కొత్తగా దాదాపు 20 లక్షల మంది రేషర్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. వారిలో అర్హులను ఎంపిక చేసి కొత్త కార్డులు ఇవ్వాల్సి ఉంది. చాలావరకు జిల్లాల్లో ఈ మేరకు వడపోత కూడా అయిపోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో మార్చి 1 నుంచి.. మిగిలిన జిల్లాల్లో మార్చి 8 నుంచే కొత్త రేషన్‌కార్డులు ప్రజలకు ఇవ్వనున్నారు. అయితే మునపటి కార్డుల్లా కాకుండా.. 'స్మార్ట్' కార్డు రూపంలో ఇస్తూ ఉండటంతో జారీ ప్రక్రియ లేటయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మందులు, శస్త్ర చికిత్స వినియోగ వస్తువుల కొరకు టెండర్లు సమర్పించాలి....

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (అక్షరంన్యూస్)**

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మం నందు కావాల్సిన మందులు, శస్త్ర చికిత్స సంబంధిత వినియోగ వస్తువులు, ప్రయోగశాల రసాయనాలు, కారకాలు, ఆర్థో ఇంప్లాంట్లు, క్యాత్–ల్యాబ్ ఇంప్లాంట్లు మొదలుగు వాటికి సంబంధించి రెండు సంవత్సరాల కాల పరిమితితో టెండర్స్ కోరుతున్నట్లు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత గల ఏజెన్సీలు దానికి సంబంధించిన టెండర్ ఫారం కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ పేరున 10 వేల రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్ / బ్యాంకర్స్ చెక్ రూపంలో చెల్లించి మార్చి 20 లోగా కార్యాలయ అన్ని పని వేళల్లో పొందాలని, పూర్తి చేసిన టెండర్ ఫారాలను తిరిగి ఏప్రిల్ 11 సాయంత్రం 5 గంటల లోగా అందజేయాలని మెడికల్ సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# యాతాలకుంట టన్నెల్ వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**మార్చి చివరి వరకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేస్తాం**

**యాతాలకుంట టన్నెల్ పనుల పురోగతి పరిశీలించిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (అక్షరంన్యూస్)**

యాతాలకుంట టన్నెల్ పనులు వేగంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లిలోని యాతాలకుంట టన్నెల్ పనులను, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ లతో కలిసి ట్రాక్టర్ స్వయంగా నడుపుకుంటూ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లి నియోజకవర్గానికి మంచి పేరు ఉందని అన్నారు. మన ఖమ్మం జిల్లా తలాపున పారుతున్న గోదావరి నదిని వినియోగించుకోవడం వల్ల మన ప్రాంతానికి కరువు శాశ్వతంగా దూరమవుతుందని అన్నారు. గతంలో దుమ్ముగూడెం మొదలు పెట్టినా, వైయస్సార్ హయాంలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రతిపాదన తెచ్చిన, శ్రీరాముని దయతో నేడు సీతారామ ప్రాజెక్టు నిర్మాణం జరుపుకుంటున్న గోదావరి నీటి కోసమేనని, ఈ ప్రాజెక్టులో పాలుపంచుకునే అవకాశం లభించిందని అన్నారు. గిరిజన ప్రాంతాలకు పూర్తిస్థాయిలో రోడ్డు సౌకర్యం కల్పించామని అన్నారు. రైతులు లాభసాటి పంట పండించుకునే దిశగా అవసరమైన సాగు నీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు తమ సమస్యల్ని స్థానిక అధికారుల దృష్టికి తీసుకుని రావాలని, పేపర్ లోలో వచ్చే వార్తలను ఎప్పటికప్పుడు స్పందించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు. ప్రజలు మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. రైతు రుణమాఫీ క్రింద ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు చేసిందని, రైతు భరోసా నిధులను మార్చి చివరి నాటికి ఎకరానికి 6000 రూపాయల విడుదల చేస్తామని అన్నారు. పెండింగ్ సన్న రకం ధాన్యం బోనస్ డబ్బు త్వరలో జమ చేస్తామని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారి పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని, విజయవాడ, జగదల్పూర్ రహదారి పూర్తి చేశామని, కొత్తగూడెం నుంచి హైదరాబాద్ రహదారి పనులు జరుగుతున్నాయని, సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు పనులు పూర్తి చేశామని, ఖమ్మం నుంచి దేవరపల్లి, రాజమండ్రి పనులు ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని అన్నారు. ప్రస్తుతం తన ప్రథమ కర్తవ్యం సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడమేనని మంత్రి అన్నారు. కొత్తగూడెంలోని జూలురుపాడు టన్నెల్, భూ సేకరణ పూర్తి చేసుకుంటే పాలేరుకు నీళ్ళు చేరుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి, యాతాలకుంట టన్నెల్ పూర్తయితే లంక సాగర్ కు నీళ్లు వెళ్తాయని, సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం , అశ్వరావు పేట వైపు మొత్తం మూడు లక్షల ఎకరాల వరకు ఆయకట్టు లభిస్తుందని అన్నారు. యాతాలకుంట పనులు వేగవంతం చేయడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. సంవత్సరం కాలంలో యాతాలకుంట టన్నెల్, సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేసి అదనపు ఆయకట్టు సాగు అవుతుందని అన్నారు. గోదావరి జలాలు వస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు.




భవిష్యత్తులో నీటికి కొరత ఉండని కారణంగా రైతులంతా హార్టికల్చర్ వైపు మారాలని, భవిష్యత్తులో వ్యవసాయానికి మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు. రైతులు లాభసాటి పంటలు పండించాలని మంత్రి తెలిపారు. బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ లింక్ కెనాల్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించామని, అదే సమయంలో కెనాల్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందజేశామని అన్నారు. మిర్చి పంట ధర లేని కారణంగా రైతులు నష్టపోతుంటే మార్కెట్ లో వ్యాపారులతో చర్చించి ధరను 500 రూపాయల వరకు పెంచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎక్కడ పంట ఎండిపోయే పరిస్థితిలో లేదని అన్నారు. సత్తుపల్లి ట్రంక్ కెనాల్ భూసేకరణ కూడా త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతు అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల బలంగా విశ్వసిస్తారని కలెక్టర్ తెలిపారు. రైతు వేదికల ద్వారా ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో కొత్తగా 5700 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రారంభించామని అన్నారు.కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ గోదావరి నదిపై భారీ లిఫ్ట్, కెనాల్, టన్నెల్స్ నిర్మించి కష్టపడి రైతులకు సాగునీరు ప్రభుత్వం తీసుకొని వస్తుందని, ఈ నీటిని సంప్రదాయ పంటలకు కాకుండా ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్లు వంటి లాభసాటి పంటల సాగుకు ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

ఆయిల్ పామ్ పంటకు భారీగా సబ్సిడీ వస్తుందని అన్నారు. అశ్వారావుపేట దగ్గర ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని, రైతులు రాజులాగా బ్రతుకువచ్చని అన్నారు. గతంలో ప్రజలు రైస్ తక్కువ తినేవారు కాబట్టి ఆరోగ్యంతో జీవించారని అన్నారు. రైతులు చిన్న అడుగు ముందు వేస్తే చాలా లాభాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇర్రిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాస చారి, ఎస్డీసి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా షాపులో చోరీ రూ 12 వేలు అపహరణ.

-దొంగలను పట్టుకోవడంలో అధికారులు విఫలం.

-నిఘా లోపం తో వరుసగా దొంగతనాలు.

-రహదారి పక్కనే షాపులే టార్గెట్.



**శంకరపట్నం/ కరీంనగర్/ మార్చి 13/అక్షరం న్యూస్..**

కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి పక్కన ఓ షాపులో బుధవారం అర్ధరాత్రి దొంగలు చోరబడి నగదును ఎత్తుకెళ్లారు. శంకరపట్నం మండలం వంకాయగూడెం లో బూర్ల లక్ష్మి శ్రీ నీలకంతేశ్వర కిరాణం %డ% టీ పాయింట్ తో ఆరు సంవత్సరాలుగా జీవనం సాగిస్తుంది. మహిళా సంఘాల సభ్యుల డబ్బులు రూ. 12వేలు, షాపులోని నగదు కౌంటర్లో పొందుపరిచి తాళం వేసి ఇంటికి వెళ్ళింది. గురువారం ఉదయం 6 గంటలకు యధావిధిగా షాపు తీయడానికి వెళ్ళగా తలుపు, కౌంటర్ లోని వస్తువులు చిందరవందరగా పడిపోవడంతో చిన్న కుమారుడికి సమాచారం అందించింది. కుమారుడు కేశవపట్నం ఎస్ఐ కొత్తపెల్లి రవికి సమాచారం అందించాడు. ఎస్సై కొత్తపెల్లి రవి, ట్రైనీ ఎస్సై అరుణ్, సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ మహిళా సంఘాల డబ్బులు రూ.12వేలు, షాపులోని రూ.2వేల వరకు దొంగలు ఎత్తుకెళ్లినట్లు కేశవపట్నం పిఎస్ లో ఫిర్యాదు చేశారు. మండలంలో నిఘ లోపంతో దొంగలు రెచ్చిపోతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# సత్తుపల్లి ఉద్యోగుల సమస్యల పై మాట్లాడుతున్న ఐ ఎన్ టి యు సి నాయకులు....

**-సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 13 / అక్షరం న్యూస్ -**

సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో కలిసిన ఐ.ఎన్.టి.యు.సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ తో ఉద్యోగులు పలు సమస్యలపై వివరించారు. అందులో ముఖ్యంగా మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని , సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ చేపించాలని మరియు ఈపీ ఆపరేటర్లు సర్వేడ్ ఆఫ్ మిషనరీ వల్ల ఇబ్బంది పడుతున్నామని తెలియజేశారు. నూతనంగా మిషనరీ కొనుగోలు చేయాలని కోరారు. ఐఎన్టీయూసీ నాయకులు పై విషయాలపై జనరల్ మేనేజర్ శాలెం రాజు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీతాలు తగ్గింపును వ్యతిరేకిస్తూ మార్చి 17 నుంచి గిరిజన హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల నిరవధిక సమ్మె.

**డైలీ వేజ్ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి.**

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 13 / అక్షరం న్యూస్ -**

26 వేల రూపాయలు వస్తున్న నెల జీతాన్ని 11700/-కు తగ్గించటాన్ని నిరసిస్తూ గిరిజన ఆశ్రమ పాఠశాల లు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లు మార్చి 17వ తేదీ నుంచి జరుగుతున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలంటూ లిసమ్మెకు సిద్ధం కండిలిలి ప్రచార కార్యక్రమం లో భాగంగా గిరిజన ఆశ్రమ పాఠశాల లు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుల కే బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. సమ్మె ప్రచార కార్యక్రమంలో భాగంగా రేగళ్ళ ఆశ్రమ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. 1998 నుంచి అమలవుతున్న జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ కాదని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీవో 64 అమలు చేయడం డైలీ వేజ్ వర్కర్లకు తీవ్ర అన్యాయం చేస్తుందని కే బ్రహ్మాచారి విమర్శించారు. ఎక్కడైనా ప్రభుత్వాలు వేతనాలు పెంచాలి గాని కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలను తగ్గిస్తుందని ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదని పేర్కొన్నారు. జీవో 64 అమలు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 15వ తేదీలోగా ఆరు నెలల బకాయి వేతనాలను జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం చెల్లించాలని లేదంటే 17వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. సమ్మె వల్ల మొత్తం హాస్టల్స్ లో వంటలు పూర్తిగా బంద్ అవుతాయని తెలియజేశారు. వేతనాలను తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 30 సంవత్సరాలుగా లేని ఆంక్షలు ఇప్పుడు విధించడం గిరిజన కార్మికుల పొట్ట కొట్టడమే అవుతుందని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. జనవరి 15వ తేదీ నుండి వేతనాల తగ్గింపు ప్రక్రియను విరమించుకోవాలని దశలవారీగా అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించామని, మంత్రులు అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశామని అయినప్పటికీ ప్రభుత్వం స్పందించని కారణంగానే సమ్మె చేయాలని నిర్ణయానికి వచ్చామని సిఐటియు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ స్పష్టం చేసింది. ఇప్పటికే ఆరు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయని ట్రెజరీ అధికారులు జీతాల బిల్లులు అన్నింటిని తిరస్కరించటం లేదా పెండింగ్ లో పెట్టడం చేస్తున్నారని దీనివల్ల కార్మికులు తీవ్ర



ఇబ్బంది పడుతున్నారని సిఐటియు పేర్కొన్నది. సమ్మెలోకి వెళ్లకుండా ఉండాలంటే 16వ తేదీ లోపు సమస్యను పరిష్కారం చేసి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మె జరిగితే అందుకు రాష్ట్ర ప్రభుత్వము, మంత్రులు ఎమ్మెల్యేలు బాధ్యత వహించవలసి ఉంటుందని సిఐటియు హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ గిరిజన సంఘం లక్ష్మీదేవి పల్లి మండలం నాయకులు వెంకన్న డైలీ వేజ్ వర్కర్లు మద్దెల పాపయ్య బానోత్ రామ్ చంద్ రాములమ్మ మోహన్ రావు అంజమ్మ గోబ్రీ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ సహనం దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యం

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా..**

**ముస్లిం తమ సంపాదనల నుండి జకాత్ చెల్లించటం అవశ్యకం**

**ఉర్దూ ఘర్ ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి**



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 13 / అక్షరం న్యూస్ -**

భద్రాద్రి కొత్తగూడెం ఇస్లాం మూలస్తంబాములో జకాత్ ముఖ్యమైనది ఉర్దూ ఘర్ ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు.

కొత్తగూడెం పట్టణ స్థానిక రామ టాకీస్ ఏరియా ఇబదూర్ రెహమాన్ మసీదు నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యమని ఇస్లాంలో నమాజ్ ఉపవాసం హజ్ ఎంత ముఖ్యమైనవో అలాగే జకాత్ కూడా ఒకటని సంపన్న వర్గాలకు చెందిన ముస్లింలు తమ సంపాదనలో నుండి రెండున్నర శాతం జకత్ చెల్లించటం అవశ్యకమని దీని ద్వారా నిరుపేదలకు చేయూత అందించడం జరుగుతుందని ఎవరైతే కడుపునిండా తిని తన పోరుగువాడు ఆకలితో అలమటించిన పట్టించుకోకుండా ఉంటాడో అతను ముస్లిం కాదని మహమ్మద్ ప్రవక్త (స. అ. సం ) బోధనలు మనకు ఆదర్శమని అన్నారు. రంజాన్ కు ఇంకో ప్రాముఖ్యత ఉందని రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని రంజాన్ కు దివ్య ఖురాన్ అవతరించిన నెల అని కూడా అంటారన్నారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మసీదు నిర్వాహకులు తో పాటు ఎండీ జమాల్, ఫరీద్, ఎండీ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి......!

**సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి.....!**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 13/ అక్షరం న్యూస్**

శ్రీరామనవమి పట్టాభిషేకం వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో రామాలయ పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్వహిస్తున్న పనులను వేగంగా పూర్తి చేసి నవమి వేడుకలకు ఎటువంటి ఆటంకం కరగకుండా చర్యలు చేపట్టాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి డిమాండ్ చేశారు.గురువారం 1 వ వార్డు రామాలయం ఏరియాలో జరిగిన సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ భద్రాచలం ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ అయోధ్యగా పేరుగాంచినటువంటి రామాలయం నందు ఏప్రిల్ ఆరో తారీఖు నాడు శ్రీరామనవమి ఉత్సవం జరుగుతున్నందున ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రసాదం పనులను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన ఇంతవరకు ఆ పనులు నత్తనడకన నడుస్తున్నాయి ఆరోపించారు. అంతేకాకుండా రామాలయం చుట్టూ మాడవీధుల అభివృద్ధి కొరకు నిధులు100 కోట్లు నిధులు కేటాయించామని చెప్పినటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. టెంపుల్ అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇప్పటికే అన్యాయాన్ని గురైనటువంటి భద్రాచలాన్ని ఇటు కేంద్ర ప్రభుత్వం అటు రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ఉన్న ప్రభుత్వాలు కూడా పట్టించుకోకపోవడం వలన ఏమాత్రం అభివృద్ధి జరగనందున భద్రాచలం అన్ని విధాలుగా ఎనకబడిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా శ్రీరామనవమి ఉత్సవాలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు జరిగే పనులను త్వరితగతిన పూర్తి చేసే దానికి చర్యలు తీసుకోవాలని నర్సారెడ్డి డిమాండ్ చేశారు. అదే సందర్భంలో మాడవీధుల పేరుతో అభివృద్ధి చేయటానికి 65 కోట్లు మంజూరు చేశామని చెప్పినటువంటి రాష్ట్ర ప్రభుత్వం 65 రూపాయలు కూడా ఇంతవరకు విడుదల చేయకపోవడం సో చనియమని అన్నారు. ఇప్పటికైనా పాలకులు భద్రాచలం పట్ల వారికున్న వివక్షతను విడనాడాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే ఎంపీ ఈ జిల్లాకు సంబంధించిన మంత్రులు ఇప్పటికైనా కలుగజేసుకొని రామాలయం అభివృద్ధికి సహకరించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు ధనకొండ రాఘవయ్య డివైఎఫ్ఐ అధ్యక్షులు ఆది ,మరియు స్థానిక సభ్యులు, వెంకన్న, సుధా ,గంగ, పోసి, భవాని ,తదితరులు పాల్గొన్నారు



# మనస్థాపతో వృద్ధురాలు ఆత్మహత్య

చొప్పదండి /కరీంనగర్,మార్చి 13 (అక్షరం న్యూస్)



చొప్పదండి పట్టణం లోని కుమ్మరివాడకు చెందిన తాళ్లపల్లి అమృతవ్వ(70) సంవత్సరాల వయస్సు గల వృద్ధురాలు మార్చి 12 వ తేదీన తన కుమారుల భూమి గొడవల కారణంగా మనస్థాపంతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కి చీరతో ఉరి వేసుకొని చనిపోయిందని,ఇట్టి విషయన్ని స్థానికులు, అమృతవ్వ చిన్న కుమారుడైన తాళ్లపల్లి సంతోష్ కి సమాచారం ఇవ్వగా సంతోష్ కరీంనగర్ నుండి వచ్చి చూసేసరికి తన తల్లి అమృతవ్వ చనిపోయి ఉందని, ఇట్టి విషయం పై తాళ్లపల్లి సంతోష్ పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని డెడ్‌బాడీ ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష ఒక ప్రకటనలో తేలిపారు.

# ఏజెన్సీలో డాక్టర్ గీతా పావని వైద్య సేవలు అభినందనీయం.

### కిడ్నీ డే సందర్భంగా కిడ్నీ వైద్య నిపుణురాలిని అభినందించిన ఐద్వా

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మార్చి 13/ అక్షరం న్యూస్ :**
భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో మహిళ కిడ్నీ వైద్యురాలు ఉండటం ఎంతో అవసరం అని గుర్తించి ఇతర ప్రాంతాలలో మంచి అవకాశాలు ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో భద్రాచలం పట్టణంలో సూర్య ఆసుపత్రిని నెలకొల్పి ఈ ప్రాంత ప్రజలకు కిడ్నీ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ గీత పావని అభినందినియురాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి అన్నారు. గురువారం ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సూర్య హాస్పిటల్స్ కిడ్నీ వైద్య నిపుణురాలు డాక్టర్ గీత పావని శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీత లక్ష్మీ లీలావతి లు మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో సూర్య ఆస్పత్రిని నెలకొల్పటమే కాక డయాలసిస్ సెంటర్ ను కూడా అందుబాటులో తీసుకురావడం అభినందనీయమని అన్నారు. చిన్న వయసులోనే వైద్య వృత్తిలో రాణిస్తున్న గీత పావని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఏజెన్సీలో అనునిత్యం కిడ్నీ సంబంధిత వ్యాధులు వ్యాధులతో



బాధపడుతూ హైదరాబాద్ ఖమ్మం విజయవాడ వంటి సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నుండి ఇక్కడే అన్ని రకాల కిడ్నీ వైద్య సేవలు అందడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జి జీవనజ్యోతి వై పూర్ణిమ నాగలక్ష్మి కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం రైల్వే స్టేషన్ రూ.25.41 కోట్ల వ్యయంతో అభివృద్ధి

### అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి
### రైలు వినియోగదారులకు సౌకర్యం, సౌలభ్యం అందించడానికి శర వేగంగా పనులు








**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (అక్షరంన్యూస్)**

భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. " అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధిచేయబడుతున్నాయి. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023 ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులను ఈ జాబితాలో చేర్చారు. వాటితో పాటుగా జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మినళ్లలో రద్దీని తగ్గించడానికి చర్లపల్లి స్టేషన్ సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది మరియు నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ టెర్మినల్‌గా అవతరించింది.
రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.

**ఖమ్మం రైల్వే స్టేషన్ గురించి సంక్షిప్త సమాచారం**

భారతదేశం అంతటా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లలో ఖమ్మం రైల్వే స్టేషన్ ఒకటి. తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో ఉన్న ఈ రైల్వే స్టేషన్ 19వ శతాబ్దం నాటి గొప్ప చరిత్రతో నిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే (ఎన్.జి.ఎస్.ఆర్) ప్రాజెక్టులో భాగంగా స్థాపించబడి హైదరాబాద్‌ను విజయవాడతో అనుసంధానిస్తుంది. బ్రిటిష్ కాలంలో, సమీపంలోని గనుల నుండి బొగ్గు, సున్నపురాయి, ఇతర ఖనిజాలను రవాణా చేయడంలో ఈ స్టేషన్ కీలక పాత్ర పోషించింది. స్వాతంత్ర్యం తర్వాత, నూతన రైళ్లను ప్రవేశపెట్టడంతో స్టేషన్ ప్రాముఖ్యత పెరుగుతూనే ఉంది.

**పరిశ్రమలతో స్థానిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి గణనీయంగా దోహదం**

ఖమ్మం రైల్వే స్టేషన్ ఢిల్లీ - చెన్నై మరియు హైదరాబాద్ - విజయవాడ రైల్వే లైన్ల కూడలిలో వ్యూహాత్మకంగా ఉండి ఉత్తర, దక్షిణ భారతదేశం మధ్య ప్రయాణించే రైళ్లకు కీలక పాత్రను పోషిస్తుంది. ఈ స్టేషన్ కు సమీపంలోనున్న సింగరేణి కాలరీలు ఉండడం వలన బొగ్గుకు ప్రధాన రవాణా కేంద్రంగా పనిచేస్తూ సిమెంట్, ఉక్కు, కాగితపు పరిశ్రమలు వంటి అనేక పరిశ్రమలతో స్థానిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది. ప్రస్తుతం ఖమ్మం రైల్వే స్టేషన్ దాదాపు రూ. 25.41 కోట్ల అంచనా వ్యయంతో ఎయిర్ కండిషన్డ్ వేచియుండు గదులు , ఎస్కలేటర్లు మరియు మెరుగైన ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి చెందుతోంది. నాన్-సబర్బన్ గ్రేడ్-3 (ఎన్.ఎస్.జి-3)గా వర్గీకరించబడిన ఖమ్మం రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది. కాజీపేటువిజయవాడ సెక్షన్‌లో నున్న ఈ స్టేషన్ రూ 29.64 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 12,988 మంది ప్రయాణీకుల రాకపోకలతో ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది. ఖమ్మం స్టేషన్‌లో దాదాపు 83 రైళ్లు ఆగుతాయి. ఈ స్టేషన్ ముఖ్యమైన సూపర్‌ఫాస్ట్ రైళ్లకు న్యూఢిల్లీ, హౌరా, చెన్నై, విజయవాడ, విశాఖపట్నం, సికింద్రాబాద్ మరియు తిరుపతి వంటి అనేక గమ్యస్థానాలకు స్టాప్‌లను కలిగి ఉంది.

**అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడినే పనులు**
స్టేషన్ భవనం ముఖద్వారం అభివృద్ధి,ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు,ప్రయాణీకుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు 2 లిఫ్టులు, 2 ఎస్కలేటర్ల ఏర్పాటు, ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు, ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు, ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం, వెయిటింగ్ హాల్ అభివృద్ధి, స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల, స్టేషన్ ప్రాంతాలలో కళలు మరియు సంస్కృతి చిత్రీకరణ, ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి. ఇప్పటివరకు మొత్తం 45 శాతం పైగా పనులు పూర్తయ్యాయి. అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి మరియు రాబోయే కొన్ని నెలలలో పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించారు.

**ఇప్పటివరకు పూర్తయిన పనులు జరుగుతున్న పనులు**
12 మీటర్ల వెడల్పు గల గ్యాంగ్‌వే తయారీ, నిర్మాణం, షీటింగ్ పూర్తి, జనరల్ వెయిటింగ్ హాల్ పని పూర్తి రిటైరింగ్ గదులు ఫాల్స్ సీలింగ్, ఫ్లోరింగ్ పూర్తి, తాత్కాలిక బుకింగ్ ఆఫీస్ పని పూర్తి, ప్లాట్ ఫారం-1 ప్లాట్ ఫారం-2 పై 7 స్పాన్లలో సి.ఓ.పి-15 స్పాన్ల కోసం స్తంభాలు, పర్లిన్ల నిర్మాణం పూర్తి, 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) ర్యాంప్‌ల తయారీ మరియు నిర్మాణం పురోగతిలో ఉంది. లిఫ్టులు మరియు ఎస్కలేటర్‌లకు ఫౌండేషన్ పనులు, తయారీ పురోగతిలో ఉన్నాయి. ఏసి లాంజ్ కోసం గోడల ప్లాస్టరింగ్ పనులు, సి.ఓ.పిల గట్టర్ ఫిక్సింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి.

## అద్దంకి దయాకర్ ఎం ఎల్ సి గా ఏకగ్రీవం పట్ల బుడగం శ్రీనివాస్ హర్షం..



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం,/ మార్చి 13 /అక్షరం న్యూస్ :**
ఉద్యమకారుడు, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ కి ఎం.ఎల్.సి గా ఈరోజు ఏకగ్రీవం కావడం పట్ల హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు టి పి సి సి సభ్యుడు బుడగం శ్రీనివాస్..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు..అనేక సంవత్సరాలు గా పార్టీ కోసం కష్టపడుతు,అధికార ప్రతినిధి హోదాలో పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గాను వివిధ మాధ్యమాల ద్వారా తన గళాన్ని విప్పిన అద్దంకి దయాకర్ కి ఎం ఎల్ సి ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని,పార్టీ సిద్దాంతాలను నమ్ముకుని, పార్టీ కి విధేయుడిగా ఉంటు ఇటు ప్రజల్లో అటూ పార్టీ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడుగా అద్దంకి దయాకర్ అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందడం విశేషమ్ అని అన్నారు..అధే విధంగ అనేకసార్లూ అధిష్టానం అధేశాల మేరకు వేరే అభ్యర్థికి సీట్ల సార్ధుబాటూ కోసం తన టికెట్ ని కూడా త్యాగం చేసిన అద్దంకి దయాకర్ కు ఈరోజు పార్టీ గుర్తించి గౌరవించడం పట్ల, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు యెప్పటికైనా సముచిత స్థానం దక్కతుంధనే ఆశాభావాన్ని పెంపొందించిన సిఎం రేవంత్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు ..హర్షం వ్యక్తం చేసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బోగల శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలుసు సతీష్,కోటేష్,కృష్ణా రెడ్డి,సరెళ్ళ వెంకటేష్,రాగం సుధాకర్ ,ప్రసన్న తధితరులు ఉన్నారు..

## జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు నయీమ్ ఖురేషి.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 13 / అక్షరం న్యూస్ -**
రాష్ట్ర మైనార్టీ నాయకులు, ఉర్దూగర్ చైర్మన్ నయీమ్ ఖురేషి జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకునే పండుగ హెూలీ అని సుఖం దుఃఖం సంతోషం విచారం అన్ని కలిసిన రంగులే ఈ హెూలీ పండుగ అని రాగద్వేశాలకు అతీతంగా అందరిని ఒక చోటుకు చేర్చే పండుగ హెూలీ అని నయీమ్ ఖురేషి జిల్లా ప్రజలందరికి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.

## పెళ్లి కొడుకు కానున్న సీతారామచంద్రస్వామి వారు



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మార్చి 13 /అక్షరం న్యూస్ :**
దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారు శుక్రవారం వెళ్లికొడుకు కానున్నారు. ఏప్రిల్ నెలలో సీతారామ చంద్రస్వామి వారికి కల్యాణం నిర్వహించనుండగా హెూలీ పండుగ రోజున స్వామివారికి ముత్తైదువులు రోట్లో పసుపుకొమ్ములు దంచి పెండ్లికొడుకును చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఇందులో భాగంగా శుక్రవారం రామాలయంలో డోలోత్సవం, వసంతోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం అంమూర్థాం నుంచి పవిత్ర జలాలను తీసుకొచ్చి యాగశాలలో హెూమం నిర్వహించారు. శుక్రవారం స్వామి వారి కల్యాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ సమయంలో పసుపు దంచడం, తలంబ్రాలు కలిపే పనులు చేపట్టనున్నారు. అదేవిధంగా సామూహిక పూజను సైతం నిర్వహించనున్నారు.

తలంబ్రాల తయారీకి శుక్రవారం శ్రీకారం
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ తలంబ్రాల తయారీకి శుక్రవారం శ్రీకారం చుట్టనున్నారు. ఈ ఏడాది 300 క్వింటాళ్లకు పైగా తలంబ్రాలు సిద్ధం చేసి భక్తులకు అందజేయాలనే లక్ష్యలతో దేవస్థానం అధికారులు చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం 25 క్వింటాళ్ల తలంబ్రాలను ముత్తైదువుల సమక్షంలో భక్తులతో కలిసి తయారు చేయనున్నారు. ఈ తలంబ్రాల తయారీని వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీ ఎత్తున తరలిరానున్నారు. మిథిలా స్టేడియం ఆవరణలో తలంబ్రాల తయారీ ప్రక్రియను నిర్వహించమన్నారు

## మండల ప్రజలకు జనగామ జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాంబాబు హెూలీ శుభాకాంక్షలు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చ్ 13:**
హెూలీ పర్వదినంసందర్భంగా రఘునాథపల్లి మండల ప్రజలకు జనగామ జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారుజో డురాంబాబుశు భాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రేమ ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా,శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఈ హెూలీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని, సహజ సిద్ధమైన రంగులతో సంప్రదాయ పద్ధతులతో ఈ రంగుల పండుగను ఆనందంతో సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు

## పరీక్షల భయతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**-ఆత్మహత్య చేసుకున్న రుక్మాపూర్ కి చెందిన**
**-ఇంటర్ విద్యార్థి పూసల రోహిత్**



**చొప్పదండి /కరీంనగర్, మార్చి 13 (అక్షరం న్యూస్)**
పరీక్షల భయతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు.చొప్పదండి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారము చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన పుసాల రోహిత్(17) కరీంనగర్ లోని ఒక జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. చదువులో వెనుకబడి పరీక్షలలో ఫెయిల్ అవుతానేమో అని మానసికంగా బాధపడుతూ ఉండేవాడని,తనని బాధపడవద్దని తన తల్లి పుసాల కవిత చెప్తు ఉందేధి. ఈ క్రమంలో మార్చి 12 వ తేదీన బుధవారం రాత్రి 12 గంటల వరకు రోహిత్ చదువుకుంటూ ఉన్నాడనీ, తర్వాత 13 వ తేదీన తెల్లవారుజామున మూడు గంటల ముప్పై నిముషాలకు మృతుడి పెద్దమ్మ అయిన రావుల అరుణ నిద్ర లేచి చూడగా ఇంటి ముందు రేకుల వరండాలో చీర తో ఉరి వేసుకొని వేలాడుతుండగా మృతుని పెద్దమ్మ ఏడ్చుకుంటూ కేకలు వెయ్యగా ఇంటి పక్కన వాళ్ళు ,మేము అందరం కలిసి తన కొడుకుని ఉరి నుండి కిందకు దించి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడనీ, ఈ విషయాన్ని రోహిత్ వల్ల తల్లి పూసల కవిత పోలీసు వారికి పిర్యాదు చెయ్యగా సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించి,కేసు నామోధు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్.ఐ గొల్లపల్లి అనూష ఒక ప్రకటనలో తెలియజేసారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రకారం గ్రూప్ 2 ఫలితాలు ప్రకటించాలి

**-దళితుల అభ్యున్నతికి ప్రభుత్వాలు పాటుపడాలి**
**-అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షల రూపాయలు ఉపాధి రుణం దళితులకు అందించాలి**
**-ఎమ్మార్పీఎస్ యూత్ జిల్లా అధ్యక్షులు దీకొండ కుమార స్వామి డిమాండ్**



**చొప్పదండి /కరీంనగర్,మార్చి 13 (అక్షరం న్యూస్)**
శాసనసభ సమావేశా లలో మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షల రూపాయలు స్వయం ఉపాధి రుణాల కొరకు శాసనసభ సమావేశాలలో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి మా దళిత ల అభ్యుదయకు దోహదపడాలని ఎమ్మార్పీఎస్ యూత్ జిల్లా అధ్యక్షులు దీకొండ కుమార స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున ఆయన మాట్లాడుతూ సంవచ్చన్నరగా కాలయాపన చేస్తూ పేరుకే చైర్మన్ ను ప్రకటించి ఇంతవరకు ఎస్సీ కార్పొరేషన్ ఒక్క దళిత బిడ్డకు కార్పొరేషన్ వర్తింప చేయలేదని,గత ప్రభుత్వాలు లాగానే దళిత బంధువు పేరుతో మోసం చేశారని,దళితులు తలుచుకుంటే ప్రభుత్వాలే మారిపోతాయి, ఈ మూడున్నర సంవత్సరాలైనా ఈ శాసనసభ సమావేశాలలో అంబేద్కర్ అభయ హస్తం బడ్జెట్ కేటాయించి ప్రతి దళిత బిడ్డకు 12 లక్షల వచ్చేలా చేయాలని డిమాండ్ చేస్తున్నామని కుమారస్వామి అన్నారు. అదే విధంగా ఎస్సీ లలో ఏబిసిడి వర్గీకరణ ప్రకారం గ్రూప్ 2పరీక్షల ఫలితాలలో,ఈ యొక్క రిజర్వేషన్ శాతం ఆధారంగానే ఫలితాలు రిలీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు

## శ్రీ నాగ కమలేశ్వర స్వామికి జిల్లాయువజన నాయకులు అడపా అనిల్ ప్రత్యేక పూజలు ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 13 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలోశ్రీ నాగ కమలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ దంపతులు పాల్గొని నాగ కమలేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజా లు నిర్వహించారు. స్వామివారి పేరు మీద అర్చన అభిషేకాలు నిర్వహించి మరియు తల్లాడ మండలం ప్రజానీకం ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని. స్వామివారిని ప్రార్ధించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట నూతనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్‌టన్నెల్ పనులను పరిశీలించిన..జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 13 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి మండలం -యాతలకుంట గ్రామం - సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ టన్నెల్ పనులను పరిశీలించి, అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కలెక్టర్, కొత్తగూడెం భద్రాద్రి జిల్లా కలెక్టర్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు దుర్గాప్రసాద్,ఉన్నత అధికారులు, బాలసాని లక్ష్మి నారాయణ, ఏఎం సి చైర్మన్ లు,
కాంగ్రెస్ పార్టీ జిల్లా యువసేన నాయకులు అడపా అనిల్ చౌదరి, ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలు సన్నద్ధం కావాలి

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**మార్చి 3వ వారంలో కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు శిక్షణ అందించాలి**

**లిలిధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి**

**లిలియాసంగి ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -13 అక్షరం న్యూస్బీ**

యాసంగి మార్కెటింగ్ సీజన్ లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలుకు సన్నద్ధం కావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతోలి కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, దీనికి తగ్గట్టుగానే అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల జాబితా, ఇంచార్జిలను ఫైనల్ చేసి మార్చి 3వ వారంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు గన్ని బ్యాగులు.. మొదలకు సామాగ్రి అందుబాటులో ఉందో లేదో నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సామాగ్రి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. క్రాప్ బుకింగ్ ప్రకారం సన్న వడ్లు వేసిన రైతుల వివరాలు అందించాలని



అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పంట కోతలు జరుగుతున్న నేపథ్యంలో హార్వెస్టర్లతో కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలని అన్నారు . రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాలు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఎం మార్కెటింగ్ శ్రీకాంత్ , మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు

## పరీక్ష ప్యాడ్ లు,నోట్ బుక్స్ పంపిణి



**పెద్దపల్లి రూరల్ మార్చి 13 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామం లోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో పూర్వపు విద్యార్థి గుమ్మడి కొమురయ్య తన సహచరి గుమ్మడి హారిక జ్ఞాపకార్థం స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించాడు. పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు స్పోర్టివ్ గా తీసుకోవాలని, విద్యార్థి జీవితంలో ఫెయిల్, పాస్ అనేది సర్వసాధారణమని, విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి విద్యార్థులు కృషి చేయాలనీ, తల్లిదండ్రులు మార్క్ లు, ర్యాంక్ ల కోసం విద్యార్థులపై ఒత్తిడి పెట్టరాదని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు(%ఎవీ%)చాట్ల ఆగయ్య, ఉపాధ్యాయులు కొమురెల్లి,జగదీశ్వర్ రెడ్డి, రజిత, సౌభాగ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వేల్పూరి పద్మ,పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు నరసింహ చారి, వేల్పూరి ఆంజనేయులు, యాదగిరి సంతోష్, దబ్బేట శరత్ పాల్గొన్నారు.

# సిఆర్ పోర్టల్ తో పోగొట్టుకున్న మొబైల్ ను బాధితుడికి అప్పగింత

## కడప నుండి తెప్పించి అందించిన పెద్దపల్లి ఎస్సై మల్లేష్



**పెద్దపల్లి టౌన్ మార్చి 13 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ సంబంధించిన మొబైల్ ఫోన్ నాలుగు నెలల క్రితం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో శేఖర్ పోగొట్టుకోగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పెద్దపల్లి పోలీసులు ఆ ఫోను సిఆర్ పోర్టల్ యాపుతో ట్రేస్ ఔట్ చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడపలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆమొబైల్ ను తెప్పించి పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామ నివాసి శేఖర్ కు అందజేశారు ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ ఎవరైనా మీ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఫిర్యాదు చేసినచొ సిఆర్ పోర్టల్ ద్వారా సేకరించి పోగొట్టుకున్న బాధితులకు అందజేయడం జరుగుతుందని అన్నారు మీ మొబైల్ చెడిపోతే స్క్రాప్ లో అమ్మడం లేదా బయట వ్యక్తులకు అమ్మడం లాంటిది చేయవద్దని సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు

# ప్రగతి పాఠశాలలో ఓపెన్ హౌస్ డే



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 13 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో ఓపెన్ హౌస్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అబాకస్ వరల్డ్ బెస్ట్ టీచర్, గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత ఏ. గంగాధర్ ఓపెన్ హౌస్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పిల్లల యొక్క విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి గారు ఇన్చార్జి రాము టీచర్స్ ఇందిరా,అనిస,కోమలత, జ్యోతి, స్వాతి,బిందు, సౌజన్య, సౌమ్య మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు.

**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 13(అక్షరం న్యూస్ )**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ సత్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 2025 -26 సంవత్సరానికి గాను 5వ తరగతితో పాటు ఖాళీగా ఉన్న 6,7,8 తరగతిలో మరియు ఇంటర్మీడియట్ ఫస్టియర్ సిఈసి,హెచ్ఈసి లలో ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యతో పాటు హాస్టల్ వసతి లభించును. ఈ అవకాశాన్ని మైనార్టీ విద్యార్థులతో పాటు వారి వారి రిజర్వేషన్ల ప్రకారం వున్నా అన్ని మతాల వారికి అవకాశం ఉన్నందున ఆన్లైన్లో %https://tgmreistelangana.cgg.gov.in% వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోగలరు. మరింత సమాచారం కొరకు 7995057876, 9618142493,91 77362524,995 91 13694 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.




# స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలి

**.... అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ**

**స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలి**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 13 అక్షరం న్యూస్**

స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ లో మెప్మాలోని స్త్రీ నిధి లో అత్యల్ప ప్రగతి కలిగిన రిసోర్స్ పర్సన్ ను సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ మాట్లాడుతూ,లి స్త్రీ నిధి బకాయిలను వెంటనే కట్టించాలని, ఈ ఆర్థిక సంవత్సరం ప్రతి పట్టణ / స్లం సమాఖ్యలు 100% రికవరీ సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా బోలోపేతం కావాలని తెలిపారు. అత్యధిక వడ్డీ రేట్లు ఉండే మైక్రో ఫైనాన్స్ సంస్థల వద్దకు మహిళలు వెళ్లకుండా మహిళా సంఘాల ద్వారా స్త్రీ నిధి లోనే రుణాలు అందించాలని తెలిపారు. మహిళా సమాఖ్యలలో దీర్ఘకాలంగా బకాయిలు ఉన్న కమ్యూనిటీ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్ లను సమీక్ష చేసి బకాయిలు పూర్తిగా కట్టించాలని అన్నారు. సమీక్షకు హాజరు కాని రిసోర్స్ పర్సన్స్ పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రికవరీలలో అవకతవకలు జరిగితే క్రిమినల్ కేసులు పెట్టాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి ఒక్క సమాఖ్య, రిసోర్స్ పర్సన్ వారి బకాయిలను పూర్తిగా చెల్లించి స్త్రీ నిధి రుణాలు వినియోగించుకునేలా రుణ ప్రణాళికను తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క రిసోర్స్ పర్సన్ బాకీ పడిన సభ్యురాలని సందర్శించి నోటీసులు ఇచ్చి రోజువారిగా రికవరీ వివరాలను రిపోర్ట్ చేయాలని అన్నారు.మహిళా శక్తిలో భాగంగా లోన్ బీమా ప్రమాద బీమాలలో నమోదైన క్లెయిమ్ లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. మహిళా శక్తిలో భాగంగా కొత్త యూనిట్ లను నెలకొల్పాలని అన్నారు. సంఘాలలో లేని సభ్యులను సంఘాలలో చేర్చి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం మహిళా సంఘాలలో చేరే వారి వయసు సడలించిందని ప్రస్తుతం 15 నుంచి 65 సంవత్సరాల వరకు మహిళ సంఘాలు చేరవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్లు, రిసోర్స్ పర్సన్స్ , తదితరులు పాల్గొన్నారు

# విద్యా ప్రమాణాలు పెంచడంపై

## హెడ్ మాస్టర్లు శ్రద్ధ పెట్టాలి

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**విద్యా సంవత్సరం ముగిసే లోపు ప్రతి పాఠశాలలో 80 శాతం విద్యా ప్రమాణాలు సాధించాలి**

**లిలిమంథని మండల పాఠశాలల హెడ్మాస్టర్లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -13 అక్షరం న్యూస్**




ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచడం పై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు శ్రద్ధ పెట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని మండలం ప్రాథమిక, ప్రాథమికోన్నత హెడ్మాస్టర్లతో ఎఫ్.ఎల్.ఎన్. పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, పాఠశాలల సమర్థ నిర్వహణ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుల పటిష్ఠ పర్యవేక్షణతోనే సాధ్యమవుతుందని అన్నారు . పాఠశాలల్లో గుణాత్మక విద్య మెరుగుపరచడానికి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల పర్యవేక్షణ గురించి కీలకమైన సూచనలు కలెక్టర్ అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ లలో రాసి, చదివే సామర్థ్యాలను పెంచాలని, గణితం లో కనీస సామర్థ్యం ఉండేలా దృష్టి సారించాలని అన్నారు. మండలంలో కొన్ని పాఠశాలలు చక్కగా పనిచేస్తున్నాయని అభినందించారు. విద్యా సంవత్సరం ముగిసే లోగా ప్రతి పాఠశాలలో 60 నుండి 80% వరకు ప్రతి విద్యార్థికి చదవడం రాయడంతో పాటు గణితంలో కనీస సామర్థ్యాలు పెంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని కి ల్యాప్ టాప్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -13 అక్షరం న్యూస్**



కరీంనగర్ జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి ఇంజనీరింగ్ 2వ సంవత్సరం చదువుతున్న రామగుండం ప్రాంతానికి చెందిన విద్యార్థినికు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ల్యాప్ టాప్ పంపిణీ చేశారు. రామగుండం తబితా ఆశ్రమానికి చెందిన పేద విద్యార్థిని ఎస్. శ్రీజ తన ఇంజనీరింగ్ చదువుకు ఉపయోగపడే విధంగా ల్యాప్ టాప్ అవసరం ఉందని అన్నారు. 8వ తరగతి లోనే తల్లి కోల్పోయిన ఎస్. శ్రీజ తబితా ఆశ్రమంలో ఉంటూ చదువుకొని, పదవ తరగతి లో 10 జిపిఏ, ఇంటర్ లో 983/1000 మార్కులతో ఉత్తీర్ణత సాధించానని, జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కాలేజీలో సీటు లభించిందని, 2వ సంవత్సరం చదువు కోసం ల్యాప్ టాప్ అవసరం ఉందని కొరుతూ ఇటీవల ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా స్పందించిన జిల్లా కలెక్టర్ 40 వేల రూపాయల నూతన ల్యాప్ టాప్ ను సంబంధిత విద్యార్థినికి నేడు పంపిణీ చేశారు. రానున్న రోజులలో విద్యార్థిని చాలా చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# పిల్లలను ప్రోత్సహించే బాధ్యత ప్రతి తల్లి తండ్రి పైన ఉంటుంది

**సైకాలజిస్ట్, ఆసియన్ బుక్ అవార్డు గ్రహీత తిరునగరి శ్రీహరి**

**గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో పాజిటివ్ పేరెంటింగ్ సెమినార్**



**పెద్దపల్లి టౌన్ మార్చి 13 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో స్థానిక సిరి ఫంక్షన్ హాల్ లో పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు పాజిటివ్ పేరెంటింగ్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రజనీ దేవి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్ట్, ఆసియన్ బుక్ అవార్డు గ్రహీత జీనియస్ బుక్ రికార్డ్ గ్రహీత తిరునగరి శ్రీహరి పోషకులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో ఎలా ప్రవర్తించాలని వారి అభిరుచులను వారికి ఏ విషయం పట్ల ఆసక్తి ఉంది అనే అంశాలను గ్రహించి వారు ఆయా రంగాలలో ప్రావీణ్యం సాధించేలా ప్రోత్సహించే బాధ్యత ప్రతీ తల్లి తండ్రి పైన ఉందన్నారు పిల్లలతో తరుచూ ప్రేమతో సంభాషిస్తూ వారికి మనో ధైర్యాన్ని అందిస్తూ నీకు ఏ కష్టమొచ్చినా మేమున్నాము అనే భరోసా కల్పిస్తూ ప్రోత్సాహం అందిస్తే వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను చేరుకొనే అవకాశం ఉందన్నారు. పిల్లలు ఏదైనా విషయంలో అశ్రద్ధ చూపినా అనాసక్తి ఇబ్బంది చూపినా వారితో ప్రేమగా మాట్లాడి వారి సమస్యను అర్థం చేసుకొని దానికి పరిష్కార మార్గాన్ని వారికి చూపినట్లయితే వారు మానసికంగా దృఢంగా తయారై గొప్పవారుగా మారే అవకాశం ఉందన్నారు. తన ఉపన్యాసంలో పోషకులను భాగస్వాములను చేస్తూ వారితోనే పలు పిల్లల ప్రవర్తనకి సంబంధించిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పించడం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పోషకులు ఉత్సాహంగా పాల్గొని ఇంతటి గొప్ప కార్యక్రమం నిర్వహించిన గాయత్రి విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రముఖ మోటివేటర్స్ ఎం. మహిపాల్, వి. లక్ష్మణ్, బి. నరహరి గార్లు తల్లి తండ్రి మరియు గురువుల యొక్క గొప్పదనాన్ని వివరిస్తూ గొప్ప సందేశం ఇచ్చి విద్యార్థులలో మార్పు కలిగేలా ప్రసంగించారు వారికి ఒక అద్భుతమైన కథ చెప్పి పిల్లలకు తమ జీవితంలో తల్లిదండ్రులు, గురువుల యొక్క స్థానాన్ని వారి విలువను గుర్తించేలా చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ లింగేశ్వర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

**.....రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**లిలిప్రతి 3 నెలలకు ఒకసారి ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలి**

**లిరాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ**




**పెద్దపల్లి , ప్రతినిధి మార్చి-13 అక్షరం న్యూస్**

మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు .సమీకృత లిజిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో లిరాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,లి ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని,, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని సీఏస్ ఆదేశించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మినట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన



ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు.జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం లను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సూపరిండెంట్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రామగిరి జిల్లా ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు

**- సాహితి వేత సామాజిక కార్యకర్త నూనె రాజేశం**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 13 అక్షరం న్యూస్:**

పెద్దపెల్లి జిల్లాలోని రామగిరి ఖిల్లా ను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన

రామగిరి కవి, రచయిత, సోషల్ వర్కర్, కాంటేస్టేడ్ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి, మంథని నియోజకవర్గం సాహితీవేత్త, సామాజిక కార్యకర్త, తెలంగాణ తొలి మలి చివరి దశ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగిరి ఖిల్లా పర్యాటక కేంద్రం గురించి గత 16 సంవత్సరాల నుండి అనేక పోరాటాలు అనేక విన్నపాలు చేసుకుంటూ వస్తున్నాం గతంలో బిజెపి కేంద్రమంత్రి విద్యాసాగర్ రావు కి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో విద్య సాగర్ రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది రామగిరి బేగం పేట తాళ్లల్లో అంతేకాకుండా రామగిరి గుట్ట పైకి వెళ్లి రామగిరి కోటగురుచులు గోడలు బావులు కోటలు ద్వారాలు పిల్లల ఫిరంగి, పసరు బావి,సీతమ్మ కోలను శ్రీరాముని పాదముద్రికలు దొంగల



జైలు అలనాటి రాతి తోపు రకరకాల వనమూలికలను చూసి రత్నాపూర్ శివారు నుండి కిందికి దిగి సీతారాముల దర్శనం చేసుకోని రావడం జరిగింది అప్పుడే కేంద్రమంత్రి విద్యాసాగర్ రావు రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని చెప్పారు తెలిపారు. 2023 సంవత్సరంలో కవి నంది శ్రీనివాస్ అధ్యక్షతనలో పెద్ద పెల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంలాల్ ప్రసాద్ నేతృత్వంలో 150 మంది కవులతో రామగిరి ఖిల్లా పర్యటన చేయడం జరిగింది. అప్పుడు పెద్ద పల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ లాల్ ప్రసాద్ కీ రామగిరి ప్రాంత కవులమైన మేము అనగా నూనె రాజేశం, మాహర్చి మల్లయ్య, బియ్యన తిరుపతిలం కలిసి కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ కి వినతి పత్రం ఇవ్వడంతో దానికి ఆయన స్పందించి రామగిరి ఖిల్లా పర్యటక కోసం బేగంపేట శివారులో తాళ్లల్లో రోడ్డు మంజూరు చేయిస్తానని అన్నాడు అదే విధంగా చేయించాడు కొద్ది రోజుల తర్వాత మన మంథని ఎమ్మెల్యేప పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు రామగిరి ఖిల్లా పర్యాటక కేంద్రం కోసం ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశారు.. అలాగే ఈనెల 10వ ఢిల్లీలో కేంద్రమంత్రి గాడ్కరి కి రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోప్ వే వేయాలని తెలుపడం శుభపరిమాణం అన్నారు.. రామగిరి ఖిల్లా ను మరో తిరుపతి లాగా మరో శ్రీశైలం లాగా తీర్చిదిద్దాలని వారు కోరారు..

# గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలను ఆకస్మికంగా అర్ధరాత్రి తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమీషనర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 13 పెద్దపల్లి జిల్లా న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ప్రాంతం యందు రాష్ట్రంలో నలుమూలల నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇక్కడ వచ్చి నివసిస్తూ సింగరేణిలో ఫర్టిలైజర్ లో ఎన్టిపిసి పవర్ ప్లాంట్ యందు పనిచేస్తూ జీవిస్తారు ఇక్కడ వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉంటారు కాబట్టి వారి యొక్క జీవనశైలి అనేది వేరువేరుగా ప్రత్యేకంగా కొనసాగుతూ ఉంటుంది అంతేకాకుండా వేర్వేరు రాష్ట్రాలు ఒడిశా బీహార్ ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ చతిస్గడ్ మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ పనులు చేస్తూ ఉంటారు. ఇలాంటి ప్రదేశంలో ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి గౌరవ రామగుండం పోలీస్ కమీషనర్ అంబటి కిషోర్ ఝూ ఐపీఎస్ డిఐజి గారు రాత్రి సమయంలో సుమారు 12 గంటల సమయంలో అర్ధరాత్రి సిబ్బందితో యుక్తంగా సంజయ్ గాంధీ నగర్ రైల్వే ట్రాక్, సేవన్ ఎల్ పి, 5 ఇంక్లైన్ ఏరియా సి ఎస్ పి ఏరియాలను ఆకస్మికంగా తనిఖీ చేసి చెక్ చేశారు.ఈ ప్రదేశాలలో బొగ్గును అక్రమంగా తీసుకోవడం గంజాయిని సేవించడం దొంగిలించడం ఇనుప వస్తువులను సింగరేణి సంబంధించిన వాటిని దొంగిలించడం లాంటి చేస్తూ ఉంటారు అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడం కోసం గౌరవ సిపి నో డీసీపీ పెద్దపల్లి గోదావరిఖని ఏసిపి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.



స్వయంగా తిరిగి ఇక్కడ ప్రాంతాల గురించి అడిగి తెలుసుకుని ఇక్కడ జరిగే చట్టావ్యతిరేకమైన చర్యల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించినైనది.సిపి రామగుండం గారి వెంట పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్ గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ సిఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్ లింగమూర్తి గోదావరిఖని సబ్ డివిజన్ ఎస్ఐలు మరియు సిబ్బంది స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జోగారెడ్డి ఆనారోగ్యంతో మృతి

## నివాళులర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జంగా రాఘవ రెడ్డి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) మార్చి 13:**

మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రస్తుత నిడిగొండ పీఏసీఎస్ డైరెక్టర్ లింగాల జోగారెడ్డి (63) గురువారం ఆనారోగ్యంతో హైదరాబాద్ లో ని ప్రైవేటు ఆస్పత్రిలో మృతి చెందారు. జోగారెడ్డి మృతితో నిడిగొండ గ్రామంలో విషాదం నెలకుంది. జోగారెడ్డికి భార్య గాయత్రి దేవి, కుమారుడు వెంకట రెడ్డి ఉన్నారు. జోగారెడ్డి పార్థివ దేహానికి స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారు జోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, రాష్ట్ర అయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయక డు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనీయర్ కాంగ్రెస్ నాయకుడు లింగాల జోగారెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, లింగాజీ, బొనాసి క్రాంతికుమార్, గాదె మహేందర్ రెడ్డి, ఇబ్రహీం పాష కావటి భాస్కర్, మహ్మద్ అబ్బాస్ మియా, కొలిపాక మల్లేష్, నామాల బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం నిర్వహించిన మాజీ కౌన్సిలర్ "రాజు"



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మార్చ్ 13 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణం వెంకంపేట లోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమాన్ని 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరు రాజు సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కొల్లూరి రాజు మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం లో భాగంగా సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు సహకారంతో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులను పంపిణీ చేశారు. విద్యలో పదవ తరగతి తొలిమెట్టు కీలకమని గుర్తు చేస్తూ విద్యార్థులు బాగా చదివి పరీక్షలో పాల్గొని భవిష్యత్ లో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు సబ్బని హరీష్ , ప్రధానోపాధ్యాయులు దూస రఘుపతి, ఉపాధ్యాయులు దేవయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులతో పాటు జిన్నింగ్ మిల్లర్ల యజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.

**- భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి**

**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 13 (అక్షరం న్యూస్ )**



అధికారులతో పాటు జిన్నింగ్ మిల్లర్ల యజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి అన్నారు.హుస్నాబాద్ మండలంలో సిసిఐ ఆధ్వర్యంలో జరిగినటువంటి పత్తి కొనుగోళ్ల యందు అధికారులు మరియు జిన్నింగ్ మిల్లర్ల యొక్క యజమానులు రైతు ప్రయోజనాలను పక్కకు పెట్టి భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతూ ప్రభుత్వ ధనాన్ని మోసం చేయడమే కాకుండా రైతులను నిట్ట నిలువు దోపిడీ చేసిన మిల్లర్ల యజమానులపై మరియు ట్రేడర్ యజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలు అవినీతి చేస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న మిల్లర్ల యొక్క యజమానులపై క్రిమినల్ కేసులతోపాటు చర్యలు తీసుకోకుండా రాజకీయ నాయకుల యొక్క ఒత్తిడికి తలకి కేవలం అధికారులనే బలి చేస్తూ సస్పెండ్ చేయడం అలాగే చేతులు దులుపుకోవడం కాకుండా మిల్లర్ల పై కూడా క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏదైతే అవినీతికి పాల్పడిన సొమ్మును రికవరీ చేయాలని అన్నారు.అలాగే గతంలో కూడా సీసీఐ అధికారులు మరియు మార్కెట్ అధికారులు మిల్లర్లు నిలువు దోపిడీ చేస్తూ అక్రమ సంపాదిస్తూ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది.గతంలో కూడా సీసీఐ బ్రాంచ్ మేనేజర్ వరంగల్ కి జిల్లా కలెక్టర్ మార్కెటింగ్ డైరెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారులు ఫిర్యాదు రావడంతో ఇప్పుడు అధికారులపై నిఘా ఉంచి అవినీతిని బహిర్గతం చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుంది కానీ అధికారులతో పాటు మిల్లర్లపై మిల్లు యజమానులు భాగస్వామ్యంలో పై క్రిమినల్ కేసు నమోదు చేసి వారిపై ఏసీబీ దాడులు జరిపి అవినీతి సొమ్మును రాబట్టాలని అన్నారు.

# పన్నులు చెల్లించే వారికి.. సెలవు దినాల్లో కూడా అవకాశం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



మార్చి నెలతో ఆర్థిక సంవత్సరం 2024-25 ముగియనున్న నేపథ్యంలో ప్రజలు పన్నులు చెల్లించడానికి వీలుగా ఈ నెలలో అన్ని సెలవు దినాల్లోనూ నగర పాలక సంస్థ కార్యాలయం లోని కౌంటర్లు యధాతథంగా పని చేస్తాయని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ నెల 31 లోగా ఆస్తి పన్ను లు , నల్లా బిల్లులు , లైసెన్స్ రుసుంలు వార్డు అధికారుల వద్ద చెల్లించే సౌలభ్యంతో పాటు మీ సేవా కేంద్రాల్లో , మున్సిపల్ వెబ్ సైట్ ( emunicipal.telangna.gov.in% ) ద్వారా ఆన్ లైన్ లోనూ డిజిటల్ పేమెంట్ ఇంటి వద్ద నుండి కూడా చేయవచ్చని తెలిపారు. కావున పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్ను బకాయదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఎమ్మెల్సీ కవితక్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ శాసన సభ బి.ఆర్.ఎస్ ఎల్.పి కార్యాలయం లో గురువారం తెలంగాణ ఆడబిడ్డ, మన సంస్కృతి సంప్రదాయాల ప్రతీక, శాసనమండలి సభ్యురాలు, మాజీ ఎంపిశ్రీమతి కల్వకుంట్ల కవితక్క ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కవితక్క గారు నిండు నూరేళ్ళు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిలాలని అకాంక్షించారు.

## విద్యార్థులకు డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 13(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనూరులో తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు డిజిటల్ బ్యాంకింగ్ వారోత్సవాల సందర్భంగా ఆర్బిఐ ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు వివిధ బ్యాంకింగ్ డిజిటల్ సేవలను గురించి ఆర్బిఐ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాసు ఆర్బిఐ సీనియర్ అసిస్టెంట్ వి వెంకట రమణ జూనియర్ అసిస్టెంట్ శ్రీ భరత్ కుమార్ , తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కొలనూరు బ్రాంచ్ మేనేజర్ శ్రీ ప్రవీణ్ రెడ్డి ఫీల్డ్ ఆఫీసర్ కే జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 13:**

మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ విద్యార్థులకు వేసవిలో దాహార్తిని తీర్చడానికి ర క్షిత మంచినీరు (ప్యూరీఫైర్ వాటర్) అందించాలని కోరుతూ ఎస్ఎఫ్ నాయకులు గురువారం అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ మోడల్ స్కూల్లో విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించే యంత్రాలు రెండు సంవత్సరాల నుండి రిపేరుకు నోచుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యంత్రాలను రిపేరు చేయించి విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించడానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యకుడు పొదల లవకుమార్, బాసనర్ల మనిత్ రాజ్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిపై దృష్టి టీబీ రహిత సమాజంపై కృషి...



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 13 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల లక్ష్మీపురం గ్రామపంచాయతీలో డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో టీబీ వ్యాధిపై అవగాహన నిర్వహించి వ్యాధి లక్షణాలున్న వారి నుండి కల్లె నమూనాలను సేకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టిబి నోడల్ అధికారి పెద్ద పుల్లయ్య, టీబీ చికిత్స సూపర్వైజర్ వై సురేష్ వారు మాట్లాడుతూ టీబీ వ్యాధిపై సమాజంలో ప్రతి ఒక్కరూ టీబీరహిత సమాజం కోసం కృషి చేయాలని టీబీ వ్యాధి లక్షణాలు :-రెండు వారాల పైబడి దగ్గు రావడం కల్లె రావడం, ఆకలి లేకపోవడం ,బరువు తగ్గడం, తరచూ జ్వరం రావడం, రాత్రి సమయంలో చెమటలు పట్టడం చాతిలో నొప్పి అలసట నీరసంగా ఉండడం తదితర లక్షణాలు ఉన్నట్లయితే ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాధికి సంబంధించి పరీక్షలు మందులు పూర్తి ఉచితంగా అందిస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ల్యాబ్ సూపర్వైజర్ సంజయ్ కుమార్ ఏఎన్ఎం సుజాత సెక్రటరీ రాజలక్ష్మి ఆశా కార్యకర్త సరిత గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో ఎల్ ఆర్ ఎస్ పై రియల్టర్లు తో సమావేశం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 13 (అక్షరంన్యూస్)**

ప్రభుత్వం ప్రకటించిన ఎల్ ఆర్ ఎస్ లపై 25%శాతం ఫీస్ రాయితీ పొందటానికి, 10% ప్లాట్స్ అమ్ముడుపోయి,మిగతా 90%ప్లాట్స్ ను రాయితీ తో ఎల్ ఆర్ ఎస్ పొందుటకు అవసరం అయిన నియమ నిబంధనలను తెలియ చేయటానికి వైరా పట్టణ రియల్టర్లు తో వైరా కమిషనర్ చింతా వేణు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సబ్ రిజిస్ట్రార్ కార్తీక్ మాట్లాడుతూ లేఅవుట్ లో మిగిలిన ప్లాట్స్ రిజిస్టర్ చేసుకొని ప్రభుత్వ రాయితీని వాడుకోవాలని కోరారు.టౌన్ ప్లానింగ్ అధికారి మాట్లాడుతూ ...లేఅవుట్ క్రమబద్ధీకరణకు అవసరం అయిన నిబంధనలను వివరించారు.ఈ కార్యక్రమం లో రియల్టర్లు,రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారి సాయి కృష్ణ, మునిసిపాలిటీ లిసెన్స్ సర్వేర్లు పాల్గొన్నారు.

## తొలి తెలుగు కవయిత్రి శ్రీశ్రీశ్రీ కుమ్మర మోల్లమంబ జన్మదినం వేడుకలు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 13 (అక్షరంన్యూస్)**

తొలి తెలుగు కవయిత్రి శ్రీశ్రీశ్రీ కుమ్మర మోల్లమంబ జన్మదినం ను పురస్కరించుకొని మొల్లమాంబ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొల్లమాంబ కీర్తిని,విశిష్టత ను తెలియజేశారు. అదే విధంగా మన కుమ్మరుల ఐక్యతను చాటుతూ ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని జరుపుకొని ముందుకు వెళ్లాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల వెంకటనారాయణ,సంగేపు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,సంగెపు కృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,ఇనగంటి ప్రసాద్, విలాసాగరం నరేష్, దరిపల్లి మధు,గుడిమెట్ల రవి, బాడిశ రవి చరణ్, వెలిశాల కరీం , విలాసాగరం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడే హెూలీ రంగుల హేళీ...,

**వసంత రుతువుల్లో వచ్చే అతి ముఖ్యమైన పండుగ హెూలీ...**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (అక్షరంన్యూస్)**



వసంత ఋతువుల్లో వచ్చే అతి ముఖ్యమైన పండగ హెూలీ పాల్గొన మాసంలో వచ్చే పౌర్ణమి నాడు ఈ పండుగ జరుపుకుంటారు అందుకే ఈ పండుగను హెూలీ పూర్ణిమ అని కూడా అంటారు ఈ పండుగ రోజున ఒకరికొకరు సరదాగా రంగులు పూసుకుంటూ ఆనందోత్సాల మధ్య వేడుకలు జరుపుకుంటారు అందుకే రంగుల పౌర్ణమి అని పేరు కూడా ప్రాచుర్యంలో ఉంది వసంతకాలంలో వచ్చిన పౌర్ణమి అయినందున వసంత పౌర్ణమి పాల్గొన మాసంలో వచ్చిన పౌర్ణమి కాబట్టి పాల్గొన పౌర్ణమిగా ఈ పండుగ ఎంతో ప్రాముఖ్యత ఉంది రాధాకృష్ణ ప్రేమకు చిహ్నం హెూలీ పండుగ భాగవత పురాణం ప్రకారం రాధాకృష్ణ దైవిక ప్రేమకు చిహ్నంగా హెూలీ పండుగ పుట్టుక జరిగినట్లు ఉంది పురాణ కథల ప్రకారం కృష్ణుడు ముదురు రంగులో ఉంటాడు రాధ చాలా అందంగా ఉంటుంది ఓ రోజు కృష్ణుడు తల్లి యశోద వద్దకు వెళ్లి రాధ గురించి చెబుతాడు రాధ మేని మెరుపు తన ఒంటి చాయ పూర్తి విరుద్ధంగా ఉంది ఆమె నా ప్రేమను అంగీకరిస్తుందా అని అడుగుతాడు అప్పుడు యశోద బదులిస్తూ రాధ ముఖానికి కూడా నీకు నచ్చిన రంగు పూయమని సరదాగా అంటుంది దీంతో తల్లి యశోద సలహాను అనుసరించి శ్రీకృష్ణుడు రాధ ముఖానికి రంగులు పూస్తాడు అలా హెూలీ మొదలైంది అప్పట్నుంచి అందరూ బృందావనం మధుర నందిగావ్ ప్రాంతాల్లో ప్రజలు హెూలీ సంబరాలు జరుపుకోవడం ప్రారంభించారు బృందావనం మధురలో పూలన్ కి హెూలీ పేరుతో పండుగ జరుగుతుంది హెూలీ పండుగను జరుపుకోవడానికి రంగులకు బదులుగా పువ్వులు ఉపయోగిస్తారు .కాముడు రతీదేవి శివ పురాణాల ప్రకారం పరమశివుడు అన్నింటిని వదిలి తన ధ్యానంలోనే సమాధి అవుతాడు దీనికి ఆందోళన చెందిన పార్వతీదేవి ప్రేమ దేవుడైన కాముడిని సహాయం కోరుతుంది దీంతో కాముడు శివుడు పై మన్మథ భావన విసురుతాడు ధ్యానం విచ్ఛిన్నం అవటంతో శివుడు కోపద్రిక్తుడై కాముడు పై మూడో కన్ను తెరుస్తాడు దీంతో కాముడు భస్మం అవుతాడు అయితే కాముడి భార్య రతీ దేవి కఠోర దీక్ష చేసి శివునికి శరణకోరగా శివుడు కామదేవుడిని క్షమించి అతనిని తన దైవిక రూపానికి తిరిగి ఇస్తాడు ఇది పాల్గొన్న పౌర్ణమి ఘడియల్లోనే జరుగుతుంది అన్నివేళలా కామం తగదని హెూలీకి ఒకరు రోజు ముందు కామ దహనం నిర్వహిస్తారు ఆ మర్నాడు హెూలీ వేడుకలు జరుపుకుంటారు. హెూళికా దహనం పురాణాల ప్రకారం రాక్షస రాజు హిరణ్యకశిపుడు ఏ దేవుడు ఏ మనిషి ఏ జంతువుతో తనకు మరణం ఉండకూడదని వరం పొందుతాడు తననే దేవుడుగా కొలవమని ప్రజలను ఆజ్ఞాపిస్తాడు అయితే విష్ణుభక్తుడైన అతడి కుమారుడు ప్రహ్లాదుడే తన తండ్రిని పూజించాడు దీంతో హిరణ్యకశిపుడు సోదరి హెూలీకను ప్రహ్లాదుడిని చంపాల్సిందిగా సూచిస్తాడు హెూళిక చితిమంటలతో నిరంతరం వండుతూ ఉంటుంది ఆమెకు అలాంటి రక్షణ కవచం ఉంటుంది ఆమె ప్రహ్లాదుని చంపేందుకు తన ఒడిలో కూర్చోవలసిందిగా లాలిస్తుంది ఆమె సూచించినట్లుగా ప్రహ్లాదుడు చితిమంటల్లో ఒడిలో కూర్చుంటాడు అయినప్పటికీ విష్ణు అనుగ్రహం కలిగిన ప్రహ్లాదుని చితి దహించదు బదులుగా ఆచితిలోనే హోలిక భస్మం అవుతుంది అనంతరం విష్ణు సగం నరుడు సగం సింహం గా నరసింహుడిగా హిరణ్యకశిపుడిగా సహరిస్తాడు ఇది పాల్గొన్న పౌర్ణమి రోజునే జరిగిందని పురాణాల కథనం ఈ విధంగా హెూలీకా దహనం ఆ తర్వాత హెూలీ వేడుకలు జరగడం ప్రారంభమైంది

## పోత్కపల్లి రైల్వేస్టేషన్‌లో వసతుల కల్పించండి రెడ్డి రజినీకాంత్

**ఓదెల/పెద్దపల్లి మార్చి 13 (అక్షరం న్యూస్)**



ఓదెల మండలం పోత్కపల్లి రైల్వేస్టేషన్ లో కనీసవసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు అని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రెడ్డి రజినీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో. రెడ్డి రజనీకాంత్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దుష్టిలో పెట్టుకొని పోత్కపల్లి రైల్వేస్టేషన్ లో కనీస వసతులు కల్పించాలి అని సౌత్ సెంట్రల్ రైల్వే ని కోరారు. రైల్వేస్టేషన్ లో మంచినీటి సదుపాయం .లేదు ప్లాట్ ఫారం పైన ఏర్పాటు చేసిన నల్లాలకు వాటర్ ట్యాంక్ నుండి కనెక్షన్ ఇవ్వకుండా త్రాగటానికి చుక్క మంచినీరు దొరకని పరిస్థితిని ప్రయాణికులు ఎదుర్కుంటున్నారు మరియు ప్లాట్ ఫారం పైన ప్రయాణికులు ఉండడం కోసం షేడ్స్ లేకపోయేసరికి ప్రయాణికులు ఎండలోనే నిల్చునే పరిస్థితి ఉంది అని ఆయన మండి పడ్డారు, అదేవిధంగా ప్రయాణికులకు అనుకూలంగా రైల్వేస్టేషన్ ప్రాంగణంలో చెట్లు నాటించి పర్యావరణాన్ని కాపాడుతూ ప్రయాణికులకు ఆహ్లాద వాతావరణాన్ని అందించాలని కోరారు వెంటనే రైల్వే డిపార్ట్మెంట్ స్పందించి చర్యలు తీసుకోవాలి. దీంతో పాటు కాజిపేట్ నుండి బాలార్ష వరకు వెళ్లే ఆజ్ని ప్యాసింజర్ ని కూడా పోత్కపల్లి స్టేషన్ లో ఆపాలని దీనివల్ల చుట్టుపక్కల 15 గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని కాబట్టి ఇట్టి సమస్యలను త్వరితగతిన పరిస్కరించగలరని డిమాండ్ చేశారు

## సంప్రదాయ పద్ధతుల్లో హెూలీ జరుపుకుందాం

### -వరంగల్ కొత్త బాస్. సన్ ప్రీత్ సింగ్,

**వరంగల్ జిల్లా/క్రైమ్/కమిషనరేట్/అక్షరం న్యూస్:**



సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హెూలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హెూలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెూలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్ళాల్సి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు, వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని హెూలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## అదనపు బ్రేకర్ పనులను పరిశీలించిన చీఫ్ ఇంజనీర్

**జనగామజిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 13:**



సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మండలంలోని కంచనపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ కు %జూ%సంబంధించి 33 కెవి అల్టర్నేట్, అదనపు బ్రేకర్ పనులను చీఫ్ ఇంజనీర్ రాజుచౌహన్. డైరెక్టర్ ప్రాజెక్టు ఇన్చార్జ్ సదర్ లాల్ గురువారం పరిశీలించి ఛార్జ్ చేశారు. దీంతో సబ్ స్టేషన్ పరిదిలో మరమ్మతుల నిమిత్తం విద్యుత్తు సిబ్బంది ఎల్సి తీసుకున్న కంచనపల్లి సబ్ స్టేషన్ పరిదిలో విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగదు. కార్యక్రమంలో జనగామ డివిజనల్ ఇంజనీర్ లక్ష్మీనారయణ రెడ్డి, ఏడిఇ అనిల్, ఎఇ రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## హెూలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ...

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (అక్షరంన్యూస్)**



హెూలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఒకటిగా కలసి జరుపుకునే హెూలీ పండుగలో ఆనందం, ఉత్సాహం వెల్లివిరుస్తుందని నామ పేర్కొన్నారు. ఐక్యత, సామరస్యం, పరస్పర అభిమానానికి హెూలీ ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ సందర్భంగా పర్యావరణానికి హానికరమైన కెమికల్ రంగులను ఉపయోగించకుండా సహజమైన రంగులతో హెూలీ జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని, ఆకాంక్షిస్తూ మరోసారి హెూలీ పండుగ శుభాకాంక్షలు నామ తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ సామాగ్రి పంపిణి..

**పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా13 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కల్లూరు మండలం చిన్న కోరుకొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి చదువుతున్న 45 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు పెన్సిల్స్ గురువారం పాఠశాల హెడ్మాస్టర్ వై రామయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో హెచ్ ఎస్ సి వరకు చదువుకున్నా నని పుట్టిన ఊరు స్కూలుకు సేవలందించటం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు సూర్యాపేటకు చెందిన రీజియన్ చైర్మన్ గుడిపూడి వెంకటేశ్వరరావు సహకారంతో పిల్లలకు పరీక్షా ప్యాడ్స్ అందిస్తున్నామని ఈ నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో పిల్లలు 10/10 మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తద్వారా తల్లిదండ్రులు కన్న కలలను సహకారం చేయాలని అన్నారు. అనంతరం పి ఎం జె ఎఫ్ మదన్మోహన్ రేపాల సహకారంతో విద్యార్థి నీ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ ను అందించారు. ఈ



కార్యక్రమంలో లయన్స్ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు తాటికొండ రాము వై బుచ్చి రామారావు పులి కృష్ణార్జున రావ్ రిటైర్డ్ ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఈ ఊరి నరసింహారావు ఆమంచి కృష్ణమోహన్ చలమాల సత్యనారాయణ కుమ్మరి రామారావు వడ్లమూడి రాధాకృష్ణమూర్తి పాఠశాల ఉపాధ్యాయులు చిన్నబాబు రామనాథం నాగేశ్వరరావు ఎస్ అనురాధ పి శారద కృష్ణారావు కృష్ణకుమారి ఎస్ వి నాగమణి జి సక్రు ఎస్ సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## మార్కుఫెడు ద్వారా మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలి: దొండపాటి..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 13 (అక్షరంన్యూస్)**



ప్రభుత్వం మార్కెట్ ద్వారా మొక్కజొన్న పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసి మొక్కజొన్న రైతులు ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వాన్ని అన్నారు. గురువారం వైరా మండల తాటిపూడి గ్రామంలోజరిగిన రైతు సంఘ సమావేశంలో దొండపాటి రమేష్ మాట్లాడుతూ మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు పరిస్థితులు అవగాహన చేసుకుని మొక్కజొన్న పంటల రైతులు దళారీల చేతిలో మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈనెల 20వ తారీకు వైరా పట్టణంలో కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా మహాసభలో రైతుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దొబ్బల కృష్ణ ,కొండా రామకృష్ణ, జిల్లా నాయకులు బండారుపల్లి ముత్తయ్య ,రవి ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న

## రెండు లారీలను పట్టుకున్న....

**టాస్క్ ఫోర్స్ పోలీసులు సివిల్ సప్లై . అధికారులు**

**540 క్వింటాల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న.. సివిల్ సప్లై అధికారులు**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి వైరా/ 13( అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామం సమీపంలో డాబా హోటల్ వద్ద రెండు లారీలలో అక్రమంగా తరలిస్తున్న 12 లక్షల రూపాయల విలువైన 500 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని రేషన్ గ్రామీణ ప్రాంతాలలో కొనుగోలు చేసి న అక్రమ వ్యాపారులు లారీలలో అక్రమంగా తరలిస్తూ కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామ సమీపంలో పట్టుబడ్డారు. ఏనుకూరు ప్రాంతం నుంచి ఒక లారీ వైరా తల్లాడవైపు నుంచి మరో లారీ లలో రేషన్ బియ్యం తరలిస్తుండగా స్థానికుల సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 12 లక్షల రూపాయల విలువైన 500 కింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు పట్టుకున్న లారీలను కొనిజర్ల పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి లారీలను సీజ్ చేశారు . ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ డిఎస్పి లు అంజయ్య యాదయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, సిబ్బంది సివిల్ సప్లై అధికారులు వెంకటేశ్వర్లు సాయి కిరణ్ సిబ్బంది. పాల్గొన్నారు.

# ముస్లింలకు ఈద్గా స్థలం కేటాయించాలి..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతిపత్రం అందజేత...**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 13 (అక్షరంన్యూస్)**

వైరా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుముల్లా ఖాన్ వినతిపత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎండార్స్ చేసిన లెటర్ ను కలెక్టర్కు అందించారు వైరాలో ముస్లింల కొరకు నిజాం కాలంలో (స్మశాన వాటిక) ఈద్గా పండుగ లకు ప్రార్థన చేసుకోవడానికి ఐదుఎకరాల స్థలం కేటాయించారని 1975 సంవత్సరంలో ముస్లిం జనాభా తక్కువ ఉండటం వలన అప్పటి జిల్లా కలెక్టర్ పార్థసారధి స్మశానవాటిక స్థలాన్ని ఫిషరీస్ కాలనీకి ఇచ్చారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వైరా మున్సిపాలిటీగా ఏర్పడినందున అదేవిధంగా ముస్లిం జనాభా కూడా పెరిగిందని కావునా ఈద్గా పండుగలకు ప్రార్థన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని జిల్లా కలెక్టర్ అయిన తమరు దరఖాస్తు ను పరిశీలించి స్థలం కేటాయించాలని విన్నవించారు కలెక్టర్ సానుకూలంగా స్పందించి పరిశీలిస్తానని మసీద్ కమిటీ పెద్దలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ సొందు సాహెబ్, సయ్యద్ అన్వర్ మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ రసూల్, షేక్ మీరా, షేక్ మీరా(కొండా) షేక్ రహిమాన్, గౌసుద్దీన్, సయ్యద్ అతావుల్లా, షేక్ గౌస్, రఫీ, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు





**కరీంనగర్/చిగురుమామిడి/అక్షరం న్యూస్)**

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడి యం పాఠశాలలో గురు వారం రోజులముందస్తు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలు మోదుగ పువ్వుతో తయారుచేసిన రంగులను పిల్లలు ఒకరిపై ఒకరు చల్లుకొని హోలీ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ హోళిక అనే రాక్షసిప్రహ్లాదుడిని చంపడానికి ప్రయత్నించి తానే మంటల్లో కాలిపోవడం జరుగుతుంది. కాబట్టి ఈరోజును హోలీ డే గా జరుపుకుంటారు కుల మతాలకతీతంగా దేశమంతటా జరుపుకునే పండుగ హోలీ పండుగ అని అన్నారు. శివుడి తపస్సును భంగం చేసిన మన్మధుడిని శివుడు తన మూడవ కన్ను తెరిచి మన్మధుడిని దహింప చేయడం జరుగుతుంది కాబట్టి హోలీ కి ఒక రోజు ముందు కామ దహనం జరుపుకుంటారు అని తెలియజేశారు. హానికరమైన రసాయనాలతో తయారుచేసిన రంగులను వాడకూడదు ప్రకృతిలో లభించే పువ్వులతో తయారుచేసిన రంగులనే వాడాలని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మంజుల. రమ్య. సంధ్య. శైలజ. రాధిక. జరిన. సన. జ్యోతి ప్రవకులు. సంగీత కుజూర్. సావిత్రి మాలిక్. చాందిని నాయక్. సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

# హోలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటి పోలీస్ యాక్ట్ ఆంక్షలు: పోలీస్ కమిషనర్..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 13 (అక్షరంన్యూస్)**



హోలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.హెూలీ పండుగ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని..రోడ్లపై ట్రాఫిక్కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు.. గుంపులుగా తిరుగుతూ..పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. అదేవిధంగా హోలీ రోజున ప్రధాన కూడళ్ళతో పాటు సాగర్ కెనాల్ , మున్నేరు , రిజర్వాయర్ల వద్ద పోలీస్ బందోబస్తు, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.మద్యం దుకాణాలు, బార్లు బంద్..హోలీ పండుగ సందర్భంగా ఈనెల 14 న (శుక్రవారం) మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు. కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు, వైన్ షాపులు(%ఔఱఅవ ఐష్ర్శీజూం%), బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/ (అక్షరంన్యూస్ )13 :**

మండలంలో ని నిడిగొండ గ్రామానికి చెందిన చిటకోడూరు మహేశ్వరి ఆశా కార్యకర్త ఇటీవల మృతిచెందగాఆకుటుంబానికి మండల వైద్యాధికారి కమల్ హాసన్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు, మండల ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, సహాయ సహకారాలతో మహేశ్వరి కుటుంబ సభ్యులకు రూ 56000 నగదును అందించారు, అదేవిధంగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆశలు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైరా మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలి !

## స్థానిక సంస్థలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి !!

## పనైనా చూపండి - తిండైనా పెట్టండి !!!

**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**



వైర మున్సిపాలిటీకి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి వైరా నియోజకవర్గ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, స్థానిక సంస్థలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు.స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో సిపిఐ (ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పనితీరు మారలేదని విమర్శించారు. వైరా నియోజకవర్గం కేంద్రం అభివృద్ధికి సరిపడా నిధులు లేక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా సమస్యలు వెంటాడుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలను ఎలా మార్చాలో ప్రజలకు తెలుసన్నారు. రాబోయే కాలం మొత్తం ప్రజా పోరాటాల కాలం అని, దీనికి ప్రతి కార్యకర్త సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని లేక పేదల రోజువారి జీవనం కూడా భారమవుతోందని, వలస కూలీలుగా ప్రతిరోజు100 కిలోమీటర్లు ఆటోలపై వెళ్లి జీవనం గడుపుతున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులు ఆలోచించి ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో పట్టణ ప్రజలకు ఉపాధి హామీని ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో "పనైనా చూపండి తిండైనా పెట్టండి" అనే నినాదంతో ప్రజా పోరాటాలు తప్పవూ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు దిగ్గి కృష్ణ, కొండెబొయిన నాగేశ్వరావు, సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు, దొంతెబొయిన నాగేశ్వరావు, కుందనపల్లి నరేంద్ర, బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరావు, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, వేల్పుల రాములు, వజ్జ రామారావు, బోయినపల్లి శ్రీనివాసరావు, బాదావత్ శ్రీనివాసరావు, బి.బస్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ను అవమానించిన జగదీశ్వర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి ఎన్ ధనుంజయ

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 13/ అక్షరం న్యూస్ :**



దళిత నేత స్పీకర్ గా ఉంటే చూసి ఓర్వలేక ఆయనను మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అవమానించడం బాధాకరమని, వెంటనే జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని మైలార్దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనుంజయ తెలిపారు. దళిత ఎమ్మెల్యే స్పీకర్ అయితే బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక దళిత ఎమ్మెల్యే స్పీకర్ అయితే బిఆర్ఎస్ పార్టీ ఓర్వడం లేదన్నారు. గత పది ఏళ్లలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ దళితులను అవహేళన చేశారని మండిపడ్డారు. ప్రజలు బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పిన ఇంకా అదే వైఖరి అవలంబిస్తున్నారని నిండు సభలో దళిత నాయకుడిని అవమానించడం బాధాకరమని వెంటనే స్పీకర్కు ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు ఒత్తిళ్లకు లోనుకావద్దు

**- వీడ్కోలు పార్టీ సమావేశంలో ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్**




**-కరీంనగర్/ చిగురుమామిడి/మార్చ్12(అక్షరం న్యూస్)**

పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా ఉన్నతమైన లక్ష్యంతో పరీక్షలు బాగా రాయాలని,పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో ఉడాన్ -విక్టరీ వైబ్స్ శీర్షికగా విద్యార్థులు పాఠశాలకు కృతజ్ఞతా భావంతో విక్టరీ వైబ్స్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.10వ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్తూ 9వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థి జీవితంలో 10వ తరగతి అనునది ఒక ముఖ్యమైన సోపానంగా భావించబడుతుందని 10వ తరగతిలో మంచి మార్కులు సాధిస్తూ అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు.పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అటల్ టింకరింగ్ ల్యాబ్ ఒకేషనల్ కోర్సులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మంచి భావిభారత పౌరులుగా రూపొందాలని సూచించారు.ఈ వేడుకల్లో టీచర్లతో స్టాప్ తో తమకున్న అనుబంధాన్ని విడిచి బయటకు వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు చాలా ఉద్వేగ భరితంగా మాట్లాడుతూ ఆ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.9వ తరగతి,పదవ తరగతి విద్యార్థులు చేసిన ఆట,పాట,మాట సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి మండల అధ్యక్షుడు చల్లా. నాగులు



ఖమ్మం స్టాఫ్ /రిపోర్టర్ మార్చి/తల్లాడ 13 (అక్షరంన్యూస్)

కల్లూరు మండలం పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన వాసిన్ని కిషోర్ కృష్ణవేణి దంపతుల కుమార్తె శ్రావణి వెడ్స్ భాస్కర సత్య(బాబీ) ల వివాహ వేడుకకు హాజరు ఐ ,వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి తల్లాడ పార్టీ మండల అధ్యక్షులు చెల్లా నాగులు ,సంగీతం సాయిచంద్కల్లూరు మండల బీజేపీ పార్టీ మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భౌతికకాయానికి నివాళులర్పించి అంత్యక్రియలలో పాల్గొన్న మువ్వ విజయ్ బాబు

**రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మేకల మల్లి బాబుయాదవ్ - ధనియాకుల హనుమంతరావుకు పితృవియోగం ...**





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (అక్షరంన్యూస్)**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొండాయి గూడెం పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తండ్రిగారైన ధనియాకుల వీరయ్య బుధవారం సాయంత్రం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి నెంబర్ పుచ్చకాయల వీరభద్రం గురువారం భౌతికకాయానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి తదనంతరం జరిగిన అంత్యక్రియలలో మల్లి బాబు యాదవ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. కన్న తండ్రి లేని లోటు తీర్చలేనిదని, వీరయ్య చాలా సౌమ్యు లని, గ్రామంలో ఇప్పటివరకు ఎవరితో తగవు అనే విషయం తెలియదని అలాంటి వ్యక్తి లేని కుటుంబం చాలా దురదృష్టకరమని, ఆ బాధను ఎవరు పూడ్చలేదని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కొండబాల కోటేశ్వరరావు, దూళిపాల నాగేశ్వరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి దమ్మాలపాటి సత్యం, భూక్య నాగేంద్రబాబు షేక్ ఫతేమహమ్మద్, మద్దినేని రమేష్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, దొడ్ల మల్లేశం, పాటిబండ్ల ప్రసాద్ చల్ల మల్లయ్య బండి లక్ష్మీనర్సు అంతోటి అచ్చయ్య, తోటకూరి శివయ్య, వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 15 నుండి ఒంటి పూట బడులు..

- ప్రభుత్వ నిబంధనలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి..
- తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో ఎండలు తీవ్రమైన నేపథ్యంలో మార్చి 15 నుండి ప్రభుత్వం ఒంటిపూట బడులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు కూడా క్రమం తప్పకుండా ఒంటిపూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలను ప్రతి ప్రైవేటు స్కూల్ కచ్చితంగా పాటించాలని అన్నారు. విద్యాశాఖ నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూల్స్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు నిబంధనలను కచ్చితంగా అమలు పరచాలని, ఆదిశ గా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తీవ్రమైన ఎండలు ఉన్న దృష్ట్యా, పాఠశాల విద్యార్థులు ఎండ తీవ్రతలను తట్టుకునే విధంగా ఆయా స్కూల్లో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, చిన్నపిల్లలకు వడ దెబ్బలు తగలకుండా ఓఆర్ఎస్ ద్రావణంను కూడా పాఠశాల యాజమాన్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో కొంతమంది విద్యాశాఖ అధికారులు పాఠశాల యాజమాన్యాలతో కుమ్మక్కై పరీక్షల్లో మాస్ కాపీయింగ్ కు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా సెలవుల్లో పాఠశాలలు నడుపుతున్నప్పటికీ అధికారులు ఆయ పాఠశాల యజమానిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం పై అనేక అనుమానాలు వ్యక్త మవుతున్నాయని అట్టి విద్యాశాఖ అధికారులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరావు, నాగరాజు, ఎస్ చౌదరి, సురేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ ఏజెంట్ బర్రోత్ వెంకటేశ్వర్లు మృతికి నివాళి...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలం, లచ్చగూడెం గ్రామానికి చెందిన అగ్రిగోల్డ్ ఏజెంట్ బర్రోత్ వెంకటేశ్వర్లు మనోవేదనకుగురై గుండెపోటుతో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మరణించారు. అగ్రిగోల్డ్ సంస్థలో 15 లక్షల రూపాయలు డిపాజిట్ చేసి నష్టపోయారు. 2015లో సంస్థను మూసివేయడంతో ఒక వైపు డిపాజిట్ దారుల వత్తిడి, మరోవైపు కష్టార్జితం నష్టపోయామనే మనోవేదనతో తీవ్రంగా క్రుంగిపోయి గుండె పోటుతో మరణించారు. సమాచారం తెలుసుకున్న అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత గురువారం లచ్చగూడెం గ్రామం వెళ్ళి బర్రోత్ వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

నివాళులు అర్పించిన వారిలో అగ్రిగోల్డ్ బాదితుల సంఘం రాష్ట్ర కోశాధికారి మద్దినేని రామారావు, ఏన్కుర్ మండల అధ్యక్షుడు ఎస్.డి.పాషా, సినియర్ ఏజెంట్ పామనరావు తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల క్షేత్రంలో పరకాల మాజీ ఎమ్మెల్యే :చల్లా దంపతులు..



వరంగల్ జిల్లా/తమిళనాడు/అరుణాచలం/అక్షరం న్యూస్: తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల క్షేత్రంలో అగ్నిలింగ రూపంలో అవతరించిన ఆ పరమేశ్వరుడిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి - జ్యోతి దంప తులు దర్శించుకున్నారు. మొదటగా గిరి ప్రదక్షణ చేసి అనంతరం స్వామీ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ. .పంచభూతలింగ క్షేత్రాలలో ఒకటిగా అరుణాచలంలో అగ్నిలింగ రూపంలో వెలసిన ఆ పరమేశ్వరుడిని ధరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ పరమశివుడి ఆశీస్సులతో ప్రజలంతాసుఖసంతోషాలతోఉండాలని వారు ఆకాంక్షించారు.

# సమస్యలను పరిష్కరించాలి







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 ( అక్షరంన్యూస్,)

తల్లాడ మండలంలోని గోపాలపేట మల్లారం కుర్నవల్లి గ్రామాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు ధర్నా అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందించారు ఈ సందర్భంగా పలుచోట్ల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ గారు పాల్గొని మాట్లాడారు గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం పూర్తయి సంవత్సరం కాలం దాటిన నేటి వరకు పంచాయతీ ఎన్నికల నిర్వహించని ఫలితంగా గ్రామాల్లో పాలన అస్తవ్యస్తంగా ఉందని అంతర్గత రోడ్లు తాగునీరు కరెంటు సౌకర్యం తదితర సమస్యలన్నీ కుంటుపడుతున్నాయి అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని మూడు నెలల్లో అమలు చేస్తామని చెప్పి నేటికీ సంవత్సరం మూడు నెలలైనా అమలు చేయటం లేదని అనేకమంది లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు ప్రజలను మోసం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అర్హులైన ప్రజలందరూ పోరాటాల ద్వారానే ఇచ్చిన హామీలను పరిష్కరించుకోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు సిపిఎం సర్వేలో పలు విషయాలు అర్హులైన ప్రజలు తెలియజేశారని అన్నారు గత 14 సంవత్సరాల నుండి ఇందిరమ్మ ఇండ్ల కోసం అనేకమంది పేదలు ఎదురుచూస్తున్నారని గత ఐదు సంవత్సరాల నుంచి రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర ఆరు గ్యారెంటీ పథకాలన్నింటినీ సంపూర్ణంగా అమలు చేసి గ్రామాల్లో పేరుకుపోయిన స్థానిక సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వచ్చే బడ్జెట్లో ఈ పథకాలన్నింటికీ రూపకల్పన చేసి నిధులు కేటాయించి ఖర్చు చేయాలని లేని పక్షంలో ప్రజలందరిని సమీకరించి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమాల్లో పార్టీ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమౌతు మోహన్ రావు సేలం ఫకీర్ అమ్మ పేరసాని వెంకటయ్య మేడి బిక్షం కట్ట దరగయ్య ఐలూరి రామిరెడ్డి దూల జనార్ధన్ మేడి కృష్ణయ్య సుంకర కృష్ణయ్య పారాసాని లత పేరసాని సత్యనారాయణ కూచిపూడి రమేష్ మాచారపు నరసింహారావు ఐలూరి సత్యనారాయణ రెడ్డి ఎక్కిరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి గోటితో కోటి తలంబ్రాలను తయారుచేసి భద్రాచలం దేవస్థానం బోర్డుకి అందజేయడానికి తరలి వెళ్లిన పిండిప్రోలు భక్తులు





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం: భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణానికి తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండి పూలు గ్రామానికి చెందిన భక్తులు ఏప్రిల్ 6న జరిగే శ్రీరామనవమికి తలంబ్రాలు భద్రాచలం తీసుకుపోవాలని సదుద్దేశంతో గోటితో వడ్లను ఒలిచి బియ్యం కోటి తలంబ్రాలుగా తయారుచేసి గత వారం రోజులుగా పిండిప్రోలు గ్రామంలోని శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో పిండిప్రోలు శ్రీరామ భక్త మహిళలు ఆధ్వర్యంలో కుల మతం భేదం లేకుండా సీతారాముల వారి భక్తులు మహిళలు పెద్ద ముత్తైదువులు ప్రతిరోజు సాయంత్రం 6:00 నుండి రాత్రి 9:00 వరకు ఆలయంలో పరిశుభ్రతతో పరిశుద్ధమైన మనసుతో భక్తి భావం కలిగి శ్రీరామ నామం జపిస్తూ ఒడ్లు గోటితో ఒలుస్తూ తలంబ్రాలు తయారుచేసి గత రెండు సంవత్సరాలుగా ప్రకాశం జిల్లా చీరాల నుండి గోటితో కోటి తలంబ్రాలు చేసి భక్తిశ్రద్ధలతో భద్రాచలం శ్రీరాముల వారి కళ్యాణానికి ఇచ్చే ఆనవా అయితే ఉండేది తలంబ్రాలు శ్రీరాముల వారి దేవస్థానం భూమిలో పండిన ధాన్యంతో అన్ని జిల్లాలను ప్రాంతాల భేదం లేకుండా భక్తులను కళ్యాణంలో భాగస్వామ్యులు చేయాలని నిర్ణయంతో దేవస్థానం భూములు పండిన ధాన్యాన్ని తలంబ్రాలు బియ్యం కోసం పంపిణీ చేస్తున్నారు ఇందులో కుల మత తారతమ్యం భేదం లేకుండా తలంబ్రాలు బియ్యం సిద్ధం చేయుటకు భక్తిశ్రద్ధలతో పరిశుభ్రత పవిత్ర మనసుతో ముత్తైదువులు పాల్గొంటున్నారు శ్రీరాముల వారి కళ్యాణంలో తలంబ్రాలను ఉపయోగించుకోటకు శ్రద్ధ కలిగిన భక్తులు భద్రాచలం వెళ్లి తయారుచేసిన తలంబ్రాలను గురువారం పిండిప్రోల్లో శ్రీరామ భక్తులు గోటితో తయారు చేసిన తలంబ్రాలను భద్రాచలం దేవస్థానం వారికి అందజేటకు తల్లి వెళ్తున్నారు. ఈ మంచి నిర్ణయాన్ని స్వాగతించిన అందిపోలు శ్రీరామ భక్తులు ను పలువురు ప్రముఖులు హిందూ %జూ%భావజాలం కలిగిన భక్తులు అభినందిస్తు న్నారు గోటితో కోటి తలంబ్రాలు తయారు చేసే కార్యక్రమ ంలో తాత జ్యోతి తాత వర్మ తాత శ్రీదేవి వడ్లమూడి సీతమ్మ తాత కవిత తాత రవీందర్ టి వెంకటేశ్వర్లు వడ్లమూడి వెంకయ్య తాత ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి ..

- మార్చి 26న ఢిల్లీలో ధూంధాం..
- విలేకరుల సమావేశంలో డాక్టర్ పరశురామ్




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (అక్షరంన్యూస్)

రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత

డా బి ఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని డిమాండ్ చేస్తూ మార్చి 26న ఢిల్లీలో వందలాది కళాకారులతో జరగనున్న " ధూం దాం " కార్యక్రమానికి పెద్ద ఎత్తున కవులు కళాకారులు ప్రజలు తరలి రావాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ పిలుపు నిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు

చేసిన విలేకరుల సమావేశంలో పరుశురాం మాట్లాడు తూ... న్యాయమైన డిమాడ్ లక్ష్యాసదానకు సంపూర్ణ మద్దతూగా ఎంపీలు,రాజ్యసభ సభ్యులు రాజకీయ పార్టీల అధ్యక్షులు ప్రజలు ప్రజాస్వమిక వాదులు రాబోతున్నారని తెలిపారు. 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు "రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1927 ఏర్పడిన సైమన్ కమిషన్ ఇది వాస్తవాన్ని గ్రహించి 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది అంటే అది అంబేద్కర్ కృషి వల్ల నాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని, ఆ మహనీయుని ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించడం లేదు అంటే ఆయన విస్మరించడమే చరిత్రను వక్రీకరించడమే అవుతుందని,అంబేద్కర్ త్యాగాలను వారి చరిత్రను కనుమరుగు చేస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేస్తున్న పాలకులు అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మార్చి 10 నుండి జరుగే పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో మాట్లాడి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవ ప్రజాసంఘాల రాష్ట్ర కో ఆర్డినేటర్ పాలకుర్తి కృష్ణ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రునాయక్, కంబంపాటి రాజారత్నం నరపోగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (అక్షరంన్యూస్)

పాల్వంచ మండలంలో పలు ప్రాంతాల్లో గురువారం రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోరఎస్ సి%వా% కాలనీలోలి కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి, ఆ ప్రాంత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి కాంగ్రెస్ నాయకులు కోలేటి రాంబాబు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. బంద్రుగొండలోలి ఇటీవల ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించిన నిమ్మల ప్రసాద దశదిన కర్మల సందర్భంగా కొత్వాల పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జెడ్పీ టిసి సభ్యులు



యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ బర్ల వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పిలకా రమేష్, పైడిపల్లి మహేష్, పులి సత్యనారాయణ, కోలేటి రాంబాబు, బర్ల వెంకటేశ్వర్లు, కోలేటి ఆదిలక్ష్మి, వంగుర వెంకటేశ్వర్లు, బొంగిర శ్రీనివాస్, ప్రియాంక, తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## మండల సమైక్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం.. నూతన అధ్యక్షులు



ఓదెల/ పెద్దపల్లి మార్చి 13(అక్షరం న్యూస్) మండల సమైక్య అభివృద్ధికి తమ వంతు తప్పకుండా కృషి చేస్తామని ఎప్పటికప్పుడు సంఘ సమస్యలను పరిష్కరించుకుంటూ అభివృద్ధి పదంలో తీసుకువెళ్తామని మండల మల్లికార్జున సమైక్య సంఘం నూతన అధ్యక్షురాలు ఆలేటి సప్న అన్నారు గురువారంమండల సమైక్య భవనంలోమండల సమైక్య నూతన పాలకవర్గము ఎంపికను మల్లికార్జున మండల సమైక్య నూతన పాలకవర్గ సభ్యులను జిల్లా సహకార కార్యాలయ అధికారి ఇమ్రాన్ మరియు ఎన్నికల అధికారి క్యాదశి రజిత ఆధ్వర్యంలో, మండల సమైక్య పాలకవర్గ సభ్యులను ఎన్నిక నిర్వహించారు మండలంలోని గ్రామ సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ పాలకవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలుగా శ్రీమతి ఆలేటి స్వప్న బాయమ్మపల్లి, కార్యదర్శిగా శ్రీమతి పోషవేని అనూష ఓదెల,కోశాధికారిగా శ్రీమతి జంగ అనూష కొలనూర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఏపిఎం లతా మంగేశ్వరి, సీసీలు శ్రీనివాస్,మల్లయ్య,కొమురయ్య,విజయ,రాజకుమారి,అకౌంటెంట్ భవాని,ఆపరేటర్ పవన్ కుమార్ లతో పాటు అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు మరియు కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## స్థానికులకు ఇబ్బందులకు గురి చేస్తున్న బ్లింక్ కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్

**చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు**




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 13/ అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపల్ పరిధిలోని అల్కాపూర్ టౌన్ షిప్ లోని కుందన్ నగర్ కాలనీ రోడ్డు నంబర్ 13 లో ఐడియోల్ ఎపిటోమా అపార్ట్మెంట్ ఉందని, వాస్తవానికి ఇది వ్యక్తిగత నివాస ప్రాంతమని స్థానికులు తెలిపారు. మునిసిపల్ అధికారులు ధ్రువీకరించి అనుమతి ఇచ్చారని, కానీ ఇక్కడ అధికారుల అనుమతులు లేకుండా స్థానికుల గృహ ప్రాంతంలో బ్లింక్ కామర్స్ ప్రైవేటు లిమిటెడ్ అనే పేరుతో కమర్షియల్ యాక్టివిటీ అంగడిగా మార్పు చేసుకొని రాత్రి, పగలు నిద్ర కూడా లేకుండా ఉదయం 3 గంటలకు పాల ఉత్పత్తులతో మొదలై మధ్య రాత్రి వరకూ లావాదేవీలను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దీంతో స్థానికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వారి వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తూ దినంలో లోడ్ వాహనాల చప్పుడుతో మధ్య రాత్రి వరకు ద్విచక్ర వాహనాల చప్పుల్లతో పాటు పనివారి మాటలతో సమయం గడపుతూ తమ వ్యవహారం నడుపిస్తున్నారన్నారు. ఈ చప్పుల్లతో స్థానికులు ఇబ్బంది పడుతూ పోలీసు అధికారులకు, మునిసిపల్ అధికారులకు తెలియజేశారు. తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నా ఉపయోగం లేదని, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 13 అక్షరం న్యూస్ం

రామగిరి మండలం సెంటినరీ కాలనీలో గురువారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు, భారత జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను ఆర్జీ- 3 ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ సింగిల్ సంపత్ రెడ్డి, సెంట్రల్ సెక్రటరీలు ఈసంపల్లి రమేష్, బి శ్రీకాంత్ రావు, ఏ ఎల్ పి పిట్ సెక్రటరీ దాసరి మల్లేష్, నాయకులు అల్లం తిరుపతి, సైన్ల సత్యనారాయణ, బుద్ధి ఉదయ్, హరి ప్రసాద్, సందీప్, శివశంకర్ పొన్నం సదయ్య కొప్పుల సురేష్ క్రాంతి వెంకటేష్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 13/ అక్షరం న్యూస్ :

బీఆర్ ఎస్ పార్టీ అగ్ర నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పట్లోళ్ల రూపా రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆమెను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వికలాంగులకు వీల్చైర్ మణికొండ బీఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్సీ కవిత ఎంతగానో శ్రమిస్తున్నారని తెలిపారు. ఆమె ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ బీఆర్ఎస్ పార్టీ తరపున తెలంగాణ ప్రజల కోసం పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 65 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్**



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -13 అక్షరం న్యూస్బీ


పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాల్లో అక్రమంగా తరలిస్తున్న 65 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు.గురువారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ పక్క సమాచారంతో పెద్దపల్లి లోని బండారి కుంట, సుల్తానాబాద్ మండలంలోని దేవునిపల్లి గ్రామాల్లో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ,లి సుల్తానాబాద్ మండలంలోని దేవునిపల్లి గ్రామంలో నిల్వ ఉన్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని , పెద్దపల్లి లోని బండారి కుంట వద్ద అక్రమంగా నిల్వ ఉన్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు. 65 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ఆటో ను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. సీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని ఎం.ఎల్.ఎస్ పాయింట్ కు తరలించామని, ఆటోను పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని పౌరసరఫరాల అధికారి తెలిపారు. వాహనం యజమాని, డ్రైవర్, అక్కడ పనిచేస్తున్న ఇతర లేబర్ పై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ తనిఖీలలో డిప్యూటీ తహసిల్దారులు రవీందర్, మహేష్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోండి సీతారాం



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 13/ అక్షరం న్యూస్ : పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాలువ నేపథ్యంలో విద్యార్థులు అసౌకర్యంగా గురికాకుండా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. గురువారం ఈ మేరకు డిసిపిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణికొండ మర్రిచెట్టు, చింతచెట్టు, పాత ఆంధ్ర బ్యాంకు, లాలమ్మ గార్డెన్, పంచవటి కాలనీ కూడళ్లలో వాహనాల రద్దీ తీవ్రంగా మారనుందని అన్నారు. ఈ మేరకు ట్రాఫిక్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు డిసిపి సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ళ ధనరాజ్, గుట్ట మీద నరేంద్ర, ముత్తంగి లక్ష్మయ్య, యాలాల కిరణ్, బానుచందర్, సుమనలిని, బొడ్డు శ్రీధర్, యాలాల బెన్ని, సయ్యద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## 16న కన్నెగంటి 'భుజం మీద భూమి' పుస్తకావిష్కరణ...






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (అక్షరంన్యూస్)

ప్రముఖ కవి, వాగ్గేయ కారుడు, పాఠ్య పుస్తక రచయిత, ప్రధానోపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య కలం నుండి జాలువారిన 'భుజం మీద భూమి' కవితా సంపుటిని ఈ నెల 16న ఆవిష్కరించనున్నట్లు జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష కార్యదర్శులు మువ్వా శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని న్యూవిజన్ కాలేజీలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరుగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ విపుర్శకులు జి.లక్ష్మీనర్సయ్య, జిహెచ్ఎంఏ జిల్లా అధ్యక్షులు ఆర్.వీరాస్వామి, జిల్లా విద్యాశాఖాధికారి ఇ.సోమశేఖరశర్మ హాజరై ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ విమర్శకులు సైదులు ఐనాల సమీక్షించనున్నట్లు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమానికి రచయిత్రి వురిమళ్ల సునంద, కవులు రౌతు రవి, వ్నేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, పోతగాని సత్యనారాయణ, యనగందుల దేవయ్య, నామా పురుషోత్తం, అమృతవర్షిణి జయరాజు, టిడబ్ల్యూఆర్ఎస్ లెక్చరర్ఎస్.రవికుమార్, సిపిఎం నాయకులు సిహెచ్ చలపతిరావు, టిజిఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, కన్నెగంటి అరుణకుమారి, ఎంఇఎఫ్ సీనియర్ నాయకులు గుండెపాక నర్సయ్య, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు

షేక్ రంజాన్, కోంద్రు బ్రహ్మం తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు, సాహిత్యాభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## రోడ్ల విస్తీర్ణా పనులకు ప్రజలు సహకరించాలి కమిషనర్ శరత్చంద్ర



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 13/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్ల విస్తరణకు ప్రత్యేకంగా చొరవ చూపుతున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర తెలిపారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పలు ప్రాంతాలను కమిషనర్ పర్యవేక్షించారు. అందులో భాగంగా ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుంచి వయా కిస్మత్పూర్ బండ్లగూడ జాగీర్ హెచ్పి పెట్రోల్ పంప్ జంక్షన్ వరకు 5.5 కిలోమీటర్ల గాను రూ.66 కోట్లు, వివేకానంద విగ్రహం నుంచి మున్సిపల్ ఆఫీస్ ఎక్సైజ్ అకాడమీ వరకు కిలోమీటర్ల రూ.24 కోట్లు, దర్గా ఖలీజ్ ఖాన్ వై జంక్షన్ నుంచి ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వరకు 0.85 కిలోమీటర్లు గాను రూ.11 కోట్లతో నిర్మించనున్నట్లు తెలిపారు. సుమారు 100 ఫీట్ల రోడ్లుగా విస్తరించినందుకు నిర్వహించినట్లు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని రూ.101 కోట్లతో నిర్మించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో అధికారులు మహబూబ్ మియా, కిషోర్ బాబు, అరవిదు, తులసి కృష్ణ, రాజ్ కుమార్, వాణి తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ వర్తక సంఘం అధ్యక్షులు పెండ్యాల సోదరుడు వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం తెలిపిన రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (అక్షరంన్యూస్)

పాల్వంచ వర్తక సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పెండ్యాల కృష్ణమూర్తి సోదరుడు పెండ్యాల వెంకటేశ్వర్లు బుధవారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు కాలనీ లో వెంకటేశ్వర్లు భౌతికకాయానికి రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్

మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి, నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి, సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్ విఆర్ కె ఆచార్యులు, పెండ్యాల కృష్ణమూర్తి, సందు ప్రభాకర్, బి వెంకటేశ్వర్లు (బి విఆర్ ), పెండ్యాల శ్రీను, హెూలీ శ్రీను, లింగ్య నాయక్, భూక్యా కృష్ణ, దీప్ సింగ్, శివానంద్, వీరబాబు, ముడికె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

# ప్రభాస్ అంటే ఆమాత్రం క్రేజీ ఉంటుంది..?

**21 సలార్ రీరిలీజ్...అప్పుడే బుక్ అయిపోయిన టికెట్స్**




కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రభాస్ తన క్రేజ్ని అమాంతం పెంచుకుంటున్నాడు. మధ్యలో కొన్ని ఫ్లాపులు పలకరించిన తర్వాత వరసగా హిట్స్ అందుకుంటున్నాడు. బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకొని తన సత్తా ఏంటో నిరూపించాడు. ఇక ప్రభాస్ తన తర్వాతి సినిమాల లైనప్ చూస్తే దుమ్ము రేపడం ఖాయం. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్ అనే సినిమా చేస్తున్న ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు. ఇక ప్రభాస్ నటించిన సలార్ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా రూపొంది ప్రభాస్ అభిమానులకి మంచి ఫీస్ట్ అందించింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 21న రీరిలీజ్ చేయబోతున్నారట. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. పది అంటే పది నిమిషాల్లో థియేటర్లో నాలుగు షో టికెట్స్ సేల్ కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ థియేటర్లలో సుదర్శన్ హాలులో సలార్ చిత్రం రీరిలీజ్ అవుతుంది. ఈ థియేటర్లో సినిమా చూడడం ఒక అనుభూతి మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభాస్ సినిమా చూస్తే ఆ థ్రిల్లే వేరు. అందుకే జనాలు సలార్ సినిమా రీరిలీజ్ చూసేందుకు ఎగబడుతున్నారు. ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడం ఖాయం అంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్న విషయం తెలిసిందే . ఒక వైపు మారుతి దర్శకత్వం వహిస్తున్న 'ది రాజా సాబ్' చిత్రీకరణలో పాల్గొంటూనే మరొక వైపు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఫౌజీ షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. కొన్ని రోజులు ఒక సినిమా ఇంకొన్ని రోజులు వేరే సినిమా చేస్తున్నాడు. ఇవి రెండు పూర్తయ్యాక సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' సినిమా చేయనున్నట్టు తెలుస్తుంది. అయితే స్పిరిట్ సినిమా చేసే సమయంలో సందీప్ పూర్తిగా ప్రభాస్ని లాక్ చేయనున్నాడు. ఇక ఈ మూవీ తర్వాతే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్' సీక్వెల్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ చేయనున్నాడని అంటున్నారు.

# అమీర్‌ఖాన్ ఇంటికి వెళ్లిన సల్మాన్, షారూఫ్ ఖాన్‌లు



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమీర్ ఖాన్ మార్చి 14న తన 60వ పుట్టినరోజును జరుపుకోనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు ప్రీ బర్త్డే విషెస్ తెలుపుతున్నారు సినీ ప్రముఖులు. అయితే ఆమీర్ ఖాన్ 60వ పుట్టినరోజు గుర్తుండిపోయే విధంగా ఉండేందుకు బాలీవుడ్ స్టార్ హీరోలు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ అతడికి కలిసినట్లు తెలుస్తుంది. బుధవారం రాత్రి ఆమీర్ ఖాన్ని కలిసి అతడి ఇంటినుంచి బయటకు వస్తున్న సల్మాన్, షారుఖ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. ఒక వీడియోలో సల్మాన్ ఖాన్ అమీర్ ఇంటి నుండి బయటకు వస్తున్నట్లు కనిపించగా.. ఇందులో అమీర్ ను ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు సల్మాన్. ఇంకో వీడియోలో షారుక్ వెళ్లబోతుండగా.. ఆమీర్ షారుక్ ముఖంని కవర్ చేసుకోమని చెప్పడం.. షారుఖ్ని సెక్యూరిటీ సిబ్బంది కవర్ చేయడం చూడవచ్చు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోలను మీరు చూసేయండి. సినిమాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం సికందర్ సినిమాలో నటిస్తుండగా.. ఆమీర్ సితారే జమీన్ పర్ అనే చిత్రంలో నటిస్తున్నాడు. షారుఖ్ ప్రస్తుతం కింగ్ అనే ప్రాజెక్ట్లో నటిస్తున్నట్లు సమాచారం.

# ఎన్టీఆర్ ధరించిన వాచ్ ధర ఎంతో తెలుసా..?




జూనియర్ ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఒక్కో సినిమాకు వందల కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటారు. తారక్ జీవనశైలి చాలా విలాసవంతమైనది. ఎన్టీఆర్కు హైదరాబాద్ లో విలాసవంతమైన ఇల్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, బెంగళూరు, ముంబై, దుబాయ్ సహా అనేక ప్రదేశాలలో ఆస్తులు ఉన్నాయి. ఆయనకు లగ్జరీ కార్ల పెద్ద సేకరణ కూడా ఉంది. ఎన్టీఆర్ ధరించిన వాచ్ విలువ కోట్ల రూపాయలు. ఎన్టీఆర్ దగ్గర కోట్ల విలువైన గడియారాల సేకరణ ఉంది. అప్పుడప్పుడు ఏదో ఒక రకమైన చాలా ఖరీదైన గడియారాలను ధరిస్తారు. ప్రస్తుతం హిందీ చిత్రం 'వార్ 2' షూటింగ్లో బిజీగా ఉన్న నటుడు ఎన్టీఆర్ ముంబై విమానాశ్రయంలో చాలా స్టైలిష్గా కనిపించాడు. ఎన్టీఆర్ కొత్త లుక్ తో పాటు, ఆయన ధరించిన వాచ్ కూడా చాలా మంది దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ ధరించిన వాచ్ ఖరీదు 7.47 కోట్ల రూపాయలు! ఎన్టీఆర్ రోల్స్ రాయిస్ కారు కంటే ఖరీదైన వాచ్ ధరించాడు. ఎన్టీఆర్ రిచర్డ్ మిల్లె 40-01 టర్బైన్ మెక్‌లారెన్ స్పీడ్‌డయల్ వాచ్ ధరించాడు. భారతదేశంలో దీని ధర 7.47 కోట్ల రూపాయలు. విదేశాల నుండి దిగుమతి చేసుకుని, అన్ని పన్నులు చెల్లించిన తర్వాత, దాని ఖర్చు 8 కోట్లు దాటుతుంది. ఈ వాచ్ చాలా అరుదు. ఈ మోడల్ వాచ్ ప్రపంచవ్యాప్తంగా 106 మాత్రమే ఉన్నాయి. వాటిలో ఒకటి జూనియర్ ఎన్టీఆర్ చేతిలో ఉంది. మెక్‌లారెన్ కారు నుండి ప్రేరణ పొందిన ఈ గడియారం ప్లాటినం, చైనాను కూడా ఉపయోగిస్తుంది. ఈ గడియారం అరుదైన యంత్రాంగాన్ని ఉపయోగించి తయారు చేయబడింది.

రిచర్డ్ మిల్లె కంపెనీ ఒక గడియారాన్ని నిర్మించడానికి 2800 గంటలు పట్టిందని చెబుతుంది. ఈ గడియారం చాలా సంక్లిష్టమైన యంత్రాంగాన్ని ఉపయోగించి నిర్మించబడిందని, దీనిని రూపొందించడానికి చాలా మంది అత్యుత్తమ ఇంజనీర్లు, డిజైనర్లు వందల రోజులు పనిచేశారని కంపెనీ చెబుతోంది. జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం 'వార్ 2' సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాలో ఆయన హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నారు. ఆ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఒక సినిమాలో నటించనున్నారు. ఈ రెండు సినిమాల తర్వాత ఆయన 'దేవర 2' సినిమా చేయడం ప్రారంభిస్తారు.


# అనుపమ పరదా సినిమాలో సమంత గెస్ట్‌రోల్?

**ఆఆ సినిమా తర్వాత కలిసి ఇద్దరు నటన**



మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అందాల భామ అనుపమ పరమేశ్వరన్ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఓ వైపు కమర్షియల్ సినిమాలు చేస్తూనే .. మరో వైపు లేడీ ఓరియెంటడ్ సినిమాలతో ఆకట్టుకుంటుంది. అనుపమ పరమేశ్వరన్ ఫిబ్రవరి 1996లో కేరళలోని త్రిసూర్‌లో జన్మించారు. 2015లో అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వం వహించిన ప్రేమమ్ చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. మొన్నటి వరకు సినిమాల్లో పద్దతిగా కనిపించిన ఈ భామ ఇటీవల గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నామధ్య వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ తన అందాలతో కవ్వించింది. సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఒకరిగా పాపులర్ అయిన అనుపమ.. ప్రస్తుతం తెలుగులో పరదా అనే చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలో మరిసెల్వరాజ్ దర్శకత్వంలో నటుడు ధ్రువ్ విక్రమ్ నటించిన బైసన్ సినిమాలో నటిస్తుంది. అలాగే రీసెంట్ గా అశ్వంత్ మరిముత్తు దర్శకత్వంలో నటుడు ప్రదీప్ రంగనాథన్ జోడిగా డ్రాగన్ అనే చిత్రంలో నటిస్తుంది. సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే తాజాగా అనుపమ సినిమా పరదా సినిమాలో ఓ సర్ ప్రైజ్ ఉంటుందని తెలుస్తుంది. పరదా సినిమాలో ఓ స్టార్ హీరోయిన్ కూడా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఆ హీరోయిన్ ఎవరో కాదు. సౌత్ స్టార్ బ్యూటీ సమంత. ఫిలిం సర్కిల్‌లో వినిపిస్తున్న వార్తల ప్రకారం పరదా సినిమాలో సమంత ఓ కీలక పాత్రలో కనిపించనుందని అంటున్నారు. గతంలో అనుపమ సమంత ప్రధాన పాత్రలో నటించిన అఆ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. అనుపమకు ఇదే తెలుగులో మొదటి సినిమా. ఆతర్వాత ఇప్పుడు మరోసారి అనుపమ, సమంత కలిసి స్క్రీన్ పై సందడి చేయనున్నారని అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.

# ఐపీఎల్ మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం సిద్ధం



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్‌లు ప్రారంభమవుతుండగా.. ఈ కీలక మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం ముస్తాబవుతోంది. కొత్త తరహాలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సిద్ధమైంది. గతంలో అసౌకర్యాలు.. మౌలిక సౌకర్యాలు కరువు.. సరైన వసతులు లేకపోవడంతో ప్రేక్షకులతోపాటు వీఐపీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. క్రికెట్ ప్రపంచంలో ఉప్పల్ స్టేడియంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. బీసీసీఐ రంగంలోకి స్టేడియాన్ని ఆధునీకరించింది. స్టేడియం రూపురేఖలు మారిపోతున్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం రూ.5 కోట్ల వ్యయంతో సరికొత్తగా రూపుదిద్దుకుంటోంది. ఆధునీకరణ పనులు చకచకా జరుగుతున్నాయి. ఈ పనులను హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, బీసీసీఐ, ఎస్‌ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానం పనులను పరిశీలించారు. ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు తెలిపారు. స్టేడియాన్ని బీసీసీఐ, ఎస్‌ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానాన్ని పరిశీలించారు. మరో పది రోజుల్లో తొలి ఐపీఎల్ మ్యాచ్ జరగనుండడంతో పనుల్లో వేగం పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేడియం మొత్తం రంగులు వేస్తున్నామని, నార్త్ స్టాండ్స్‌లో కొత్త రెస్ట్ రూమ్స్ నిర్మిస్తున్నామని, క్రికెటర్ల డ్రెస్సింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో ఏసీలు, టైల్స్ మారుస్తున్నామని చెప్పారు. స్టేడియంకు కొత్త రూపు ఇచ్చేందుకు హెచ్‌సీఏ నుంచి సుమారు రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని, సీఎస్‌ఆర్ పథకం కింద ఎస్‌ఆర్‌హెచ్ కూడా సహకారం అందిస్తుందని జగన్ మోహన్ రావు తెలిపారు. జగన్ మోహన్ రావుతో పాటు బీసీసీఐ నుంచి వైభవ్, యువరాజ్, సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం నుంచి శరవానణ్, రోహిత్ స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు.

# మోహన్‌బాబుపై సంచలన ఆరోపణలు



ఖమ్మం జిల్లా సత్యనారాయణపురానికి చెందిన చిట్టిమల్లు అనే వ్యక్తి నటుడు మోహన్ బాబుపై సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ శివారు జల్‌పల్లి గెస్ట్ హౌస్ ఒకప్పటి హీరోయిన్ సౌందర్యదని.. దాన్ని నిర్మాత మోహన్‌బాబు బలవంతంగా లాక్కున్నారన్నది చిట్టిమల్లు వాదన. ఆ గెస్ట్‌హౌస్‌ను తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని అనాధ ఆశ్రమానికి లేదంటే మిలటరీకి అప్పగించాలని డిమాండ్ చేశాడు. అలాగే మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలంటూ ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌తో పాటు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశాడు. చిట్టిమల్లు ఆరోపణలపై సౌందర్య భర్త రఘు స్పందించారు. సౌందర్య ఆస్తిని మోహన్‌బాబు లాక్కున్నారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని లెటర్ రిలీజ్ చేశారు. మోహన్ బాబుతో సౌందర్య ఎలాంటి భూ లావాదేవీలు జరపలేదని స్పష్టం చేశారు. పాతికేళ్లుగా రెండు కుటుంబాల మధ్య మంచి అనుబంధం ఉందని.. తమ మధ్య ఎ లాంటి వివాదాలు లేవన్నారు. తాను మోహన్ బాబును ఎంతో గౌరవిస్తానని, తామంతా ఒకే కుటుంబంగా ఉంటామని చెప్పారు. తప్పుడు ప్రచారాలు వెంటనే ఆపాలని లేఖలో కోరారు రఘు.

# తెలుగువారికి నన్ను దగ్గర చేసిన సినిమా యుగానికి ఒక్కడు : కార్తీ



తమిళ నటుడు కార్తీ నటించిన క్లాసిక్ చిత్రాలలో 'యుగానికి ఒక్కడు' (తమిళంలో 'ఆయిరత్తిల్ ఒరువన్') ఒకటి. సెల్వ రాఘవన్ దర్శకత్వం లో రూపొందిన ఈ చిత్రాన్ని డ్రీమ్ వ్యాలీ కార్పొరేషన్ బ్యానర్‌పై ఆర్. రవీంద్రన్ నిర్మించారు. కార్తీ, రీమా సేన్, ఆండ్రియా జెరెమయ్యా ప్రధాన పాత్రల్లో నటించారు. హిస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రం 2010లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. ఇక ఇదే సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు కార్తీ. అయితే ఇదే సినిమాను దాదాపు 15 ఏండ్ల సంవత్సరాల తర్వాత మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. మార్చి 14న ఈ చిత్రం రీ రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా రీ రిలీజ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడు కార్తీ. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. నన్ను తెలుగువారికి దగ్గర చేసిన చిత్రం యుగానికి ఒక్కడు. నేను ఎన్నో సినిమాలు చేసిన కూడా యుగానికి ఒక్కడు చిత్రం నా కెరీర్‌లో టాప్‌లో ఉంటుంది. దాదాపు 3 ఏండ్లు పగలు రాత్రి కష్టపడి చేసిన సినిమా అది. ఇది బాక్సాఫీస్ ట్రెండ్ సెట్టర్. ఈ మూవీ మ్యూజిక్ పరంగా కావచ్చు, సౌండ్ ఎఫెక్ట్స్, విజువల్ ఎఫెక్ట్స్ ఇలా అన్ని విభాగాలలో సత్తా చాటింది. ఈ సినిమాలో వచ్చిన ఎవర్రా మీరంతా అనే డైలాగ్ ప్రస్తుతం ఒక ట్యాగ్‌లైన్‌గా మారిపోయింది. అందరూ థియేటర్‌కి వెళ్లి సినిమాను ఎంజాయ్ చేయడంటూ కార్తీ చెప్పుకొచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 1279, 14వ శతాబ్దం, మరియు 2010 మూడు వేర్వేరు కాలాల్లో జరిగే కథను చూపిస్తుంది. కథ ప్రధానంగా చోళ సామ్రాజ్యం చుట్టూ తిరుగుతుంది.

# కిల్లర్ హీరోయిన్‌కు కర్ణాటక స్టేట్ అవార్డు



తెలుగులో వరుస చిత్రాలతో తన సత్తాను చాటుతోంది కన్నడ నాయిక జ్యోతి పూర్వజ్. ఆమె ప్రస్తుతం సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'కిల్లర్' లో నటిస్తోంది. విశేషం ఏమంటే ఆమె నటించిన కన్నడ చిత్రం 'వర్ణపతల' కర్ణాటక స్టేట్ ఫిల్మ్ అవార్డులో రెండవ ఉత్తమ చిత్రంగా నిలచించింది. ఈ అవార్డు రావడం పట్ల జ్యోతి పూర్వజ్ హర్షం వ్యక్తం చేయగా, 'కిల్లర్' టీమ్ ఆమెను అభినందించింది. 'శుక్ర, మాటరాని మౌనమిది, ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ ను ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ ప్రస్తుతం కిల్లర్ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో పూర్వాజ్ హీరోగా నటిస్తుండగా, జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తోంది. విశాల్ రాజ్, గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. థింక్ సినిమా బ్యానర్ పై ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థలతో కలిసి పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి దీనిని నిర్మిస్తున్నారు. 'కిల్లర్' పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.

# క్రీడోదయం

## కెప్టెన్‌గా రోహిత్ అరుదైన

# క్లబ్‌లోకి ఎంట్రీ..

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని గెలిపించిన సారథి రోహిత్ శర్మ తాజాగా అరుదైన ఘనత సాధించాడు. భారత్ మూడో చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన హిట్ మ్యాన్.. ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. దీంతో ఒక ఐసీసీ వన్డే టోర్నీలో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును నెగ్గిన నాలుగో కెప్టెన్ గా నిలిచాడు. ఈ లిస్టులో ఇప్పటికీ కేవలం ముగ్గురు మాత్రమే ఉండగా, తాజాగా రోహిత్ చేరికతో ఈ సంఖ్య నాలుగుకు చేరింది. దాదాపు 29 ఏళ్ల తర్వాత పాకిస్థాన్ ఆతిథ్యమిచ్చిన ఈ మెగాటోర్నీలో భారత్ దూకుడైన ఆటతీరు ప్రదర్శించింది. ఆడిన ఐదు మ్యాచ్ ల్లోనూ విజయం సాధించి, అన్ బీటెన్ గా ఈ టైటిల్ ను కైవసం చేసుకుంది. గతేడాది రోహిత్ సారథ్యంలోనే టీ20 ప్రపంచకప్ ను కూడా భారత్ ఇలాగే అన్ బీటెన్ గా ఉంటూ సాధించడం విశేషం. అయితే తాజా టోర్నీలో రోహిత్ నమోదు చేసిన ఘనతను చూసి, భారత అభిమానులు ముచ్చట పడుతున్నారు. ఇక ఐసీసీ వన్డే టోర్నీలో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచిన క్రికెటర్లను పరిశీలిస్తే.. క్లైవ్ లాయిడ్ (1975 వన్డే ప్రపంచప్, వెస్టిండీస్), రికీ పాంటింగ్ (2003, వన్డే ప్రపంచకప్, ఆస్ట్రేలియా), ఎంఎస్ ధోనీ (2011 వన్డే ప్రపంచకప్, భారత్) మాత్రమే గతంలో ఈ ఘనత సాధించారు. తాజాగా రోహిత్ కూడా వీరితో చేరాడు. అయితే పై ముగ్గురు వన్డే ప్రపంచకప్ లో ఈ ఘనత సాధిస్తే, రోహిత్ మాత్రం.. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ



ఫైనల్లో ఈ ఫీట్ రిపీట్ చేశాడు. ఇక ఈ మ్యాచ్ లో ఇరుజట్ల భిన్నంగా నిలిచినది ఏదైనా ఉందంటే, రోహిత్ ఆటతీరే అనడంలో ఎలాంటి సందేహం లేదు. సెకండ్ బ్యాటింగ్ కు కష్టసాధ్యమైన పిచ్ పై తను 76 పరుగులతో రాణించి, జట్టును విజయం వైపు నడిపించాడు. ఇక ఫైనల్లో తను భిన్నంగా ఏమీ ఆడలేదని రోహిత్, మ్యాచ్ ముగిశాక చెప్పుకొచ్చాడు. దుబాయ్ లో పరిస్థితుల రిత్యా, గత నాలుగు మ్యాచ్ ల్లో ఎలాగైతే ఆడానో, ఈ మ్యాచ్ లోనూ అలాగే ఆడినట్లు పేర్కొన్నాడు. పవర్ ప్లేలో దూకుడుగా ఆడి, వీలైనంతగా పరుగులు సాధిస్తే, ఛేజింగ్ సాఫీగా సాగుతుందని భావించినట్లు తెలిపాడు. పవర్ ప్లే ముగిశాక, ఫీల్డ్ స్ప్రెడ్ అయ్యాక, దానికి తగినట్లుగా గేమ్ ప్లాన్ రూపొందించుకున్నట్లు పేర్కొన్నాడు. ఇక రోహిత్ ఇన్నింగ్స్ తో భారత్ ముచ్చటగా మూడోసారి మెగాటోర్నీని కైవసం చేసుకుంది. 2002, 2013తోపాటు తాజాగా 2025లోనూ ఈ టోర్నీని తన ఖాతాలో వేసుకుంది. దీంతో భారత్ కు రెండో ఐసీసీ టైటిల్ అందించిన కెప్టెన్ గా రోహిత్ గుర్తింపు పొందాడు. అందరికంటే మిన్నగా ధోనీ మూడు ఐసీసీ టైటిల్స్ (2007 టీ20, 2011 వన్డే ప్రపంచకప్, 2013 చాంపియన్స్ ట్రోఫీ)లను ధోనీ.. జట్టుకు అందించాడు. తను మాత్రమే అత్యంత విజయవంతమైన భారత కెప్టెన్ గా నిలిచాడు.

# ఫైనల్ మ్యాచ్ రికార్డ్ స్థాయి వ్యూవర్‌షిప్

2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ రికార్డులు సృష్టించింది. రీసెంట్?గా జరిగిన ఫైనల్ భారత్- న్యూజిలాండ్ ఫైనల్? మ్యాచ్? రికార్డ్ స్థాయి వ్యూవర్?షిప్ సంపాదించింది. ఈ మ్యాచ్?కు 90 కోట్లకుపైగా వ్యూస్ వచ్చాయి. ఏక కాలంలో 6.1 కోట్ల మంది వీక్షించారు. తాజాగా టోర్నీ మొత్తం వ్యూవర్?షిప్ వివరాలు బయటకు వచ్చాయి. ఈ టోర్నీకి ఏకంగా భారత్, చైనా జనాభా కంటే అత్యధిక వ్యూస్ వచ్చాయి. ఫిబ్రవరి 19న ప్రారంభమైన ఛాంపియన్స్ ట్రోఫీ మార్చి 09న దిగ్విజయంగా ముగిసింది. ప్రతీ మ్యాచ్? ఉత్కంఠ భరితంగా ఉండడం వల్ల టోర్నీకి భారీ స్థాయిలో ప్రేక్షకుల అదరణ దక్కింది. ఈ మ్యాచ్?లన్నింటినీ జియోస్టార్ లైవ్ స్ట్రీమింగ్ అందించింది.



ఈ క్రమంలో టోర్నీ మొత్తానికి 540.3 కోట్ల వ్యూస్ వచ్చినట్లు జియోహాట్‌స్టార్ డిజిటల్ సీఈవో కిరణ్ మణి తాజాగా వెల్లడించారు. అందులో 11వేల కోట్ల నిమిషాల వాచ్?టైమ్? నమోదైంది. కాగా, ఏక కాలంలో అత్యధికంగా ఒకేసారి 6.2 కోట్ల మంది వీక్షించారు. 'ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి భారీ ప్రేక్షకాదరణ దక్కింది. కోట్ల మంది చూసే అవకాశం వచ్చింది. భారత్- ఆస్ట్రేలియా మ్యాచ్ సందర్భంగా ఒక్క రోజులోనే అత్యధిక సబ్‌స్క్రిప్షన్లను సాధించాం' అని సబ్‌స్క్రిప్షన్ల గురించి? కిరణ్ వెల్లడించారు. హిందీ మాట్లాడే ప్రాంతాల నుంచే 38 శాతం లైవ్ స్ట్రీమింగ్ వ్యూస్ వచ్చినట్లు ఇంకో ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, గోవా, పంజాబ్, హరియాణా రాష్ట్రాల నుంచి భారీగా వ్యూస్ వచ్చాయి. తొలిసారి ఐసీసీ ఈవెంట్‌ను బ్రాడ్‌కాస్టింగ్ చేసిన జియో హాట్‌స్టార్ 9 ప్రాంతీయ భాషల్లో కామెంటేటరీని అందుబాటులోకి తీసుకొచ్చింది.

# సోషల్ మీడియాలో ఘనమైన ఫాలోయింగ్

భారత క్రికెట్లో మాజీ కెప్టెన్లు ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, ప్రస్తుత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మకు కచ్చితంగా ప్రత్యేక స్థానం ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. వీరు ముగ్గురు కలిసి ఎన్నో టోర్నీలు జట్టుకు గెలిపించారు. వీరి ముగ్గురి కలయికలో 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని సాధించిన సంగతి తెలిసిందే. అలాగే జట్టు ప్రతిష్టాత్మక సాధించిన విజయాలైన 2007 టీ20 ప్రపంచకప్ లో ధోనీ, రోహిత్, 2011 వన్డే ప్రపంచకప్ లో ధోనీ, కోహ్లీ, 2024 టీ20 ప్రపంచకప్, 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలను సాధించడంతో రోహిత్, కోహ్లీలు కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ముగ్గురు తాజాగా ఒక అకేషన్ లో కనిపించనున్నారు. దానికి భారత విధ్వంసక వికెట్ కీపర్ రిషభ్ పంత్ కారణం కానున్నాడు. అతని చెల్లిలి పెళ్లి ఉత్తరాఖండ్ లోని ముస్సోరిలో జరుగనుంది. దీనికి ఈ దిగ్గజ త్రయం హాజరుకానున్నారు. పంత్ చెల్లెలు సాక్షి పంత్ కు సోషల్ మీడియాలో ఘనమైన ఫాలోయింగే ఉంది. తనను లక్షల్లో మంది ఫాలో అవుతున్నారు. పంత్ చెల్లెలు కావడంతోపాటు ట్రావెలాగ్, ట్రెండీ దుస్తులు ధరించడంతో యువతతోపాటు పలు వర్గాల ప్రజలు ఆమెను ఫాలో అవుతన్నారు. తన బాయ్ ఫ్రెండ్ అంకిత్ చౌదరీని పెళ్లి చేసుకోనుంది. ముస్సోరీలో రహస్యంగా జరిగే ఈ వేడుకకు ధోనీ, రోహిత్, కోహ్లీ హాజరయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇక బిజినెస్ మేన్ అయిన అంకిత్ తో తొమ్మిదేళ్లుగా ప్రేమలో మునిగి పోయింది. గతేడాది జనవరిలో లండన్ లో వీళ్లిద్దరి ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది. దీనికి ధోనీ కూడా హాజరయ్యాడు. ఈనెల 22 నుంచి ప్రారంభమవుతున్న ఐపీఎల్ 2025 కు పంత్ రెడీ అవుతున్నాడు. ఈ సీజన్ లో తను లక్నో సూపర్ జెయింట్స్ తరపున ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. గతేడాది జరిగిన వేలంలో తనను రూ.27 కోట్లకు లక్నో కొనుగోలు చేసింది. టోర్నీ చరిత్రలో పంతే ఖరీదైన ప్లేయర్ కావడం విశేషం. తనను లక్నో కెప్టెన్ గా కూడా యాజమాన్యం నియమించింది.



ఇక 2022 డిసెంబర్ లో ప్రాణాపాయ యాక్సిడెంట్ లో గాయపడిన పంత్.. తర్వాత కోలుకుని ఏడాది తర్వాత జట్టులోకి వచ్చాడు. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యునిగా ఉన్నాడు. అలాగే ఇటీవల భారత్ సాధించిన చాంపియన్స్ ట్రోఫీ బృందంలోనే తను మెంబర్ గా ఉన్నాడు. గతేడాది ఢిల్లీ క్యాపిటల్స్ కు కెప్టెన్సీ వహించిన పంత్.. ఈ ఏడాది లక్నోకు ఆడుతున్నాడు. ఇక ఈనెల 22 నుంచి ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభం కాబోతుంది. తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఆ తర్వాతి రోజు సన్ రైజర్స్ హైదరాబాద్ తో రాజస్తాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ తో చెన్నై సూపర్ కింగ్స్ జట్లు అమీ తుమీ తేల్చుకోబోతున్నాయి. ఈ టోర్నీ మే25 వరకు జరగనుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609